

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక



## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326


రంగారెడ్డి | సంపుటి : 3 | సంచిక : 207 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | శుక్రవారం 5 డిసెంబర్ 2025 | వెల : 4/-



## 'యాసిడ్' కేసుల నిర్లక్ష్యంపై 'సుప్రీం' కన్నెర్ర

- యాసిడ్ దాడి బాధితురాలు షహీన్ మాలిక్ దాఖలు చేసిన ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్)పై విచారణ
- అవసరమైతే కోర్టు స్వయంగా విచారణను కూడా చేపట్టవచ్చు
- సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా దీనిపై స్పందిస్తూ,
- ఈ తరహా కేసులను త్వరగా పరిష్కరిస్తాం
- నేరస్థులు చట్టపరమైన చర్యలను ఎదుర్కోవాల్సి ఉంటుంది

# ఎన్నికలప్పుడే రాజకీయాలు

- అక్రమ సొమ్ము కోసం ఆ కుటుంబంలో గొడవలు జరుగుతున్నాయి
- వారింట్లో పైసల పంచాయతీ తప్ప మరొకటి లేదు
- గ్రామాలకు నిధులు తెచ్చే వారిని సర్పంచ్‌లుగా ఎన్నుకోవాలి
- ప్రస్తుతం తెలంగాణలో సర్పంచ్ ఎన్నికలు జరుగుతున్నాయి
- మంత్రులతో మాట్లాడి గ్రామాలకు నిధులు తెచ్చే వారిని గెలిపించుకోండి
- గొడవలు సృష్టించే వారిని పక్కన పెట్టాలి
- ఎన్నికల్లో కూడా అడ్డగోలుగా ఖర్చు పెట్టవద్దు
- మీరు అలా ఖర్చు పెడితే అంత ఆదాయం కూడా రాదు
- ప్రధాని మోదీతో మాట్లాడి ఆదిలాబాద్ వేదికగా ప్రకటన చేస్తున్నా
- ఆదిలాబాద్‌లో విమానాశ్రయ పనులు ప్రారంభిస్తామని వెల్లడి
- ఎన్నికలు వచ్చినప్పుడే రాజకీయాలు చేయాలన్న రేవంత్ రెడ్డి
- కేంద్రం, విపక్షాలను కలుపుకుని ముందుకు సాగుతామని వెల్లడి




ఆదిలాబాద్

ఎన్నికలు వచ్చినప్పుడే రాజకీయాలని.. తర్వాత అభివృద్ధే లక్ష్యం అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు రావాలని కేంద్రంలోని నేతలను కూడా ఆహ్వానించానన్నారు. గురువారం.. ఆదిలాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రెండేళ్లలో ఒక్కరోజైనా సెలవు తీసుకోలేదని.. విపక్ష నేతలను కలుపుకొని ముందుకు వెళ్తున్నామన్నారు. గత ప్రభుత్వంలో సీఎం సభల్లో విపక్ష ఎమ్మెల్యేలకు మాట్లాడే అవకాశం ఇచ్చారా? అంటూ రేవంత్ ప్రశ్నించారు. "ఎన్నికలయ్యాక ప్రభుత్వ ఫలాలు ప్రజలకు అందించడమే లక్ష్యం. ఏడాదిలో ఆదిలాబాద్‌లో ఎయిర్‌పోర్టు పనులు ప్రారంభిస్తాం. ఎర్రబస్సు రావడం కష్టమనుకున్న - మిగతా3లో



## భారత్‌కు చేరుకున్న రష్యా అధ్యక్షుడు పుతిన్

- స్వాగతం పలికిన ప్రధాని మోదీ
- రష్యా-ఉక్రెయిన్ యుద్ధం తర్వాత పుతిన్ భారత్‌కు రావడం ఇదే తొలిసారి
- విమానాశ్రయంలో కళాకారుల నృత్యాలతో సంప్రదాయ స్వాగతం
- భారత్.. రష్యాతో తన వాణిజ్య లోటును మెరుగుపరచుకోవాలని ఆశిస్తోంది



## డుమ్మాకొడితే పనిష్మెంట్ తప్పదు

ఇకపై విద్యార్థులే కాదు.. స్కూల్‌కు డుమ్మాకొట్టే టీచర్లకు సైతం పనిష్మెంట్ తప్పదు!

ప్రభుత్వ పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులపై ఫోకస్

ఇక బడికి వెళ్ళని టీచర్లకు విద్యా శాఖ షాక్ ఇవ్వబోతోంది

## అనుముల రేవంత్ రెడ్డి కాదు.. అవినీతి అనకొండ

- ఒకప్పుడు ప్రభుత్వాలు ప్రజలు పరిశ్రమల కోసం, ఉద్యోగ ఉపాధి కల్పన కోసం ఇచ్చిన భూములను ఇప్పుడు ప్రవేట్ వ్యక్తులకు రేవంత్ సర్కార్ ధారాదత్తం చేస్తున్నది
- ప్రభుత్వం చెబుతున్నట్లు అవి ప్రైవేటు వ్యక్తుల భూములు కావు
- ప్రైవేట్ వ్యక్తులకు ప్రజలు, ప్రభుత్వం ఇచ్చిన భూములు
- మార్కెట్‌లో గజం ధర లక్షన్నర రూపాయలు పలుకుతుంటే ప్రభుత్వం మాత్రం కేవలం రూ. 4000కు ప్రైవేట్ వ్యక్తులకు అప్పజెప్తున్నది




హైదరాబాద్

హిల్ట్ పాలసీ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 5 లక్షల కోట్ల భారీ భూమి కుంభకోణానికి పాల్పడుతున్నది బీఆర్ఎస్ వర్కింగ్ కేటీఆర్ ఆరోపించారు. ఒకప్పుడు ప్రభుత్వాలు ప్రజలు పరిశ్రమల కోసం, ఉద్యోగ ఉపాధి కల్పన కోసం ఇచ్చిన భూములను ఇప్పుడు ప్రవేట్ వ్యక్తులకు రేవంత్ సర్కార్ ధారాదత్తం చేస్తున్నదని విమర్శించారు. పరిశ్రమలు వద్దు అంటూ అపార్ట్‌మెంట్లు, విల్లాలు, కమర్షియల్ కాంప్లెక్సులు కట్టుకోమని పారిశ్రామిక భూములను ఇస్తున్నదని ధ్వజమెత్తారు. పారిశ్రామిక భూముల బదలాయింపుపై కేటీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ నిజనిర్ధారణ బృందం జీడిమెట్ల ఇండస్ట్రియల్ పార్క్‌లో పర్యటించింది. ఈ సందర్భంగా హమాలీలతో మాట్లాడారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ప్రభుత్వం చెబుతున్నట్లు అవి ప్రైవేటు వ్యక్తుల భూములు కావని, ప్రైవేట్ వ్యక్తులకు ప్రజలు, ప్రభుత్వం ఇచ్చిన భూములన్నారు. అందులో కేవలం - మిగతా3లో

## రూపాయి పతనం

యూఏఈ నుంచి వెల్లువెత్తున్న నగదు!

రోజురోజుకు క్షీణిస్తున్న రూపాయి మారకం విలువ

రూపాయి పతనానికి ఆర్బీఐ బ్రేక్ వేసేనా?

యూఏఈ నుంచి భారత్‌కు మూడింతలు పెరిగిన రెమిటెన్స్‌లు

దిర్హామ్‌తో పోలిస్తే రూపాయి విలువ పడిపోవడమే కారణం

ఇదే అదనుగా స్వదేశానికి భారీగా డబ్బు పంపుతున్న ప్రవాసులు

మరో 28 పైసలు కోల్పోయి ఆల్‌టైం హైకి 90.43కి పడిపోయిన రూపాయి



## సెంటిమెంట్ రగిల్చి లబ్ధిపొందే యత్నం

- బీఆర్ఎస్‌పై పీసీసీ చీఫ్ ఫైర్
- సెంటిమెంట్ రగల్చి బీఆర్ఎస్ లబ్ధి పొందే ప్రయత్నం చేస్తోందని
- దేవుళ్ల విషయంలో సీఎం ఒక సామెతగా చెప్పారు.
- దాన్ని రాజకీయం చేయడం తగదు.. బీఆర్ఎస్ కోసమే కిషన్ రెడ్డి పనిచేస్తున్నారు.
- హిల్ట్ పాలసీ ద్వారా హైదరాబాద్‌లో సామాన్యులకు భూముల ధరలు అందుబాటులో వస్తాయి



హైదరాబాద్

మాజీ ముఖ్యమంత్రి రోశయ్య, ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం ఒక ప్రాంతానికి చెందిన వారు కాదని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. నగరంలోని రవీంద్ర భారతిలో ఉమ్మడి ఏపీ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య 4వ వర్ధంతి సభలో మహేష్ గౌడ్ పాల్గొని ప్రసంగించారు. బాలసుబ్రహ్మణ్యం విగ్రహం రవీంద్ర భారతిలో పెడితే తప్పేంటని ఆయన ప్రశ్నించారు. సెంటిమెంట్ రగల్చి బీఆర్ఎస్ లబ్ధి పొందే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. దేవుళ్ల విషయంలో సీఎం ఒక సామెతగా చెప్పారని.. దాన్ని రాజకీయం చేయడం తగదన్నారు. బీఆర్ఎస్ కోసమే కిషన్ రెడ్డి పనిచేస్తున్నారని ఆరోపించారు. హిల్ట్ పాలసీ ద్వారా హైదరాబాద్‌లో సామాన్యులకు భూముల ధరలు అందుబాటులో వస్తాయని వెల్లడించారు మహేష్ గౌడ్. కాలుష్య రహిత నగరంగా హైదరాబాద్ మారుతుందని తెలిపారు. అవినీతికి అలవాటు పడ్డ కేసీఆర్ కుటుంబం.. - మిగతా3లో

## అమెరికా నుంచి 18,822 మంది భారతీయుల బహిష్కరణ

- 2009 నుంచి ఇప్పటివరకు 18,822 మంది భారతీయులను బహిష్కరించిన అమెరికా
- ఈ ఏడాదిలోనే 3,258 మందిని వెనక్కి పంపినట్లు వెల్లడి
- రాజ్యసభలో వివరాలు తెలిపిన విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్
- బహిష్కరణల వెనుక మానవ అక్రమ రవాణా కీలక కారణమన్న మంత్రి



# రూపాయి పతనం



గల్ఫ్ దేశం యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) నుంచి భారత్‌కు నగదు ప్రవాహం భారీగా పెరిగింది. భారత రూపాయి విలువ పతనం కావడంతో, అక్కడ నివసిస్తున్న ప్రవాస భారతీయులు స్వదేశానికి పంపే డబ్బు (రెమిటెన్స్‌లు) ఏకంగా మూడింతలు పెరిగినట్లు 'ఖలీజ్ టైమ్స్' తన కథనంలో వెల్లడించింది. ప్రస్తుతం ఒక యూఏఈ దిర్హామ్‌కు 24.5 భారత రూపాయల మారకం విలువ లభిస్తుండటంతో, ఇదే సరైన సమయమని భావించి ఎన్నారైలు పెద్ద మొత్తంలో డబ్బు పంపుతున్నారు.

యూఏఈ కరెన్సీ అయిన దిర్హామ్‌ను రూపాయితో మార్చుకున్నప్పుడు గతంలో కంటే ఎక్కువ మొత్తం చేతికి వస్తోందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటున్నామని అక్కడి భారతీయులు చెబుతున్నారు. షార్జాలో నివసించే ఆరిఫ్ ఖాన్ అనే వ్యక్తి మాట్లాడుతూ, తాను సాధారణంగా ప్రతినెలా 1,200 నుంచి 1,500 దిర్హామ్‌లు పంపేవాడినని, కానీ రూపాయి పతనం కారణంగా ఈసారి 4,500 దిర్హామ్‌లు పంపినట్లు తెలిపారు. దుబాయ్‌లో ఉండే ఆంథోనీ వర్ఘీస్ అనే మరో ప్రవాసుడు మాట్లాడుతూ, ఇది తమకు ముందుగానే వచ్చిన క్రిస్మస్ బహుమతి అని అభివర్ణించారు. "సాధారణంగా 2,000 దిర్హామ్‌లు పంపే నేను, ఈసారి 3,000 పంపాను. ఈ అదనపు డబ్బు ఇండియాలోని మా కుటుంబానికి స్కూల్ ఫీజులు, ఇతర ఖర్చులకు ఉపయోగపడుతుంది" అని ఆయన వివరించారు.

ఇదిలాఉండగా, అంతర్జాతీయ మార్కెట్‌లో అమెరికా డాలర్‌తో పోలిస్తే భారత రూపాయి విలువ రికార్డు కనిష్ఠానికి పడిపోయింది. విదేశీ పెట్టుబడులు వెనక్కి వెళ్లడం, భారత్–అమెరికా వాణిజ్య ఒప్పందంపై అనిశ్చితి వంటి కారణాలతో రూపాయి బలహీనపడుతోంది. గురువారం నాటి ట్రేడింగ్‌లో ఒక దశలో రూపాయి విలువ 28 పైసలు క్షీణించి 90.43 వద్ద సరికొత్త జీవనకాల కనిష్ఠానికి చేరింది. ఈ పతనం మరికొంత కాలం కొనసాగవచ్చని, రూపాయి విలువ 91 మార్కును కూడా తాకే అవకాశం ఉందని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు.

రూపాయి మారకం విలువ రోజురోజుకు క్షీణిస్తున్నది. అంతర్జాతీయ మార్కెట్లో యూఎస్ డాలర్‌కు డిమాండ్ నెలకొనడంతో రూపాయి లైఫ్‌టైమ్ కనిష్ఠ స్థాయికి చేరింది. ఇప్పటికే 90.15 స్థాయికి పడిపోయిన విలువ గురువారం మరో 28 పైసలు కోల్పోయి ఆల్‌టైం హైకి 90.43కి పడిపోయింది. రూపాయి విలువ పతనం మరికొన్ని రోజుల పాటు కొనసాగే అవకాశం ఉందని ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు. డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం రూ.90.70–91 మార్కును తాకుతుందని పేర్కొన్నారు.కాగా, బుధవారం ఉదయం 89.96 వద్ద ప్రారంభమైన డాలర్–రూపీ ఎక్స్ఛేంజ్ రేటు ఇంట్రాడేలో 90.30 స్థాయికి పతనమైంది. చివరకు నిన్నటి ముగింపుతో పోలిస్తే 19 పైసలు తగ్గి 90.15కి జారుకున్నది. మంగళవారం రూపాయి విలువ 43 పైసలు కోల్పోయి 89.96కి పడిపోయిన విషయం తెలిసిందే.

దిగుమతిదారుల నుంచి అమెరికా కరెన్సీకి డిమాండ్ నెలకొనడం రూపాయి పతనానికి ఆజ్యంపోసిందని ఫారెక్స్ డీలర్ వెల్లడించారు. ప్రస్తుత సంవత్సరంలో డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ 5 శాతం పతనం చెందింది.

**రూపాయి పతనానికి ఆర్బీఐ బ్రేక్ వేసేనా?**

అంతర్జాతీయంగా అన్ని కరెన్సీలు తీవ్ర హెచ్చుతగ్గుదలకు గురవుతున్నాయని, ఇదే క్రమంలో రూపాయి పతనం చెందింది తప్పా.. బలహీనమైన కరెన్సీ మాత్రం కాదని ఎస్బీఐ ఎకానమిక్ రీసర్చ్ డిపార్ట్‌మెంట్ విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. మరోవైపు, ఈవారంలోనే వడ్డీరేట్ల తగ్గింపుపై రిజర్వు బ్యాంక్ నిర్ణయం తీసుకోనుండటం కూడా రూపాయి పతనానికి బ్రేక్ వేయవచ్చని వారు అభిప్రాయపడ్డారు. స్వల్పకాలంలో డాలర్–రూపీ ఎక్స్ఛేంజ్ రేటు 89.90 నుంచి 91.20 మధ్యలో నమోదుకానున్నదని విశ్లేషకులు అంచనావేస్తున్నారు. విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు రూ.3,206 కోట్ల షేర్లను విక్రయించడం కూడా రూపాయి పతనానికి ఆజ్యంపోసింది. దేశీయ ఎగుమతులు నీరసించడం, వాణిజ్య ఒప్పందంపై ప్రతిష్ఠంభన నెలకొనడం విదేశీ పెట్టుబడిదారుల్లో ఆందోళనన నెలకొన్నది.

**ఆర్థిక వ్యవస్థపై ప్రతికూల ప్రభావం**

రూపాయి పతనంతో దేశీయ ఆర్థిక వ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపనున్నదని విశ్లేషకులు అంచనావేస్తున్నారు. ముఖ్యంగా దిగుమతులపై అత్యధికంగా ఆధారపడుతున్న భారత్‌పై ఈ ప్రభావం ఎక్కువగా ఉంటుందని వారు వెల్లడిస్తున్నారు. చమురు బిల్లుల కోసం అధికంగా వెచ్చించాల్సి రావచ్చునని అంటున్నారు. ముఖ్యంగా దేశీయ వినిమయంలో 80 శాతం దిగుమతులపై ఆధారపడుతున్న భారత్‌కు ఇది పెద్దదెబ్బేనని వారు అంటున్నారు.

**భారంగా మారిన విదేశాల్లో ఉన్నత విద్య**

రోజురోజుకూ దారుణంగా పడిపోతున్న రూపాయి విలువ కంటికి కనిపించని దెబ్బ కొడుతున్నది. డాలరుతో రూపాయి మారకం విలువ బుధవారం రూ.90 దాటింది. రూపాయి విలువ బలహీనపడుతున్నకొద్దీ దిగుమతి సరుకుల ధరలు భారీగా పెరుగుతుండగా, ఎగుమతి అయ్యే వస్తువులు చౌకగా మారిపోతున్నాయి. ముఖ్యంగా చమురు, ఎలక్ట్రానిక్స్ వస్తువుల ధరలు భారీగా పెరుగుతున్నాయి. పతనమవుతున్న రూపాయి విలువతో ప్రధానంగా ప్రభావితమవుతున్నవారు విదేశాల్లో చదువుకుంటున్న భారతీయ విద్యార్థులు. ఇది వారి కుటుంబాలను కంటికి కనిపించని రీతిలో దెబ్బ కొడుతున్నది. రూపాయి విలువ తగ్గడం కారణంగా అమెరికా, బ్రిటన్, ఇటలీ, జర్మనీ, సింగపూర్, ఆస్ట్రేలియా తదితర దేశాల్లో చదువుతున్న విద్యార్థులు, వారి కుటుంబాలకు ఆర్థిక భారం తడిసి మోపెడవుతున్నది.ఇటు రూపాయి పతనం అటు విద్యార్థుల వార్షిక ఫీజు, వారి జీవనంపై భారం మోపుతున్నది. ఫీజులు లక్షల్లో పెరుగుతున్నాయి. అదే సమయంలో విదేశీ మారకంలో తీసుకున్న విద్యా రుణాలు కూడా పెరిగిపోతున్నాయి. గత ఏడాది భారత్ నుంచి విదేశాలకు చదువుకోవడానికి వెళ్లిన వారి సంఖ్య 7.6 లక్షలు. న్యూయార్క్ యూనివర్సిటీలో చదువుతున్న సంజనా కుమార్ తన అనుభవాన్ని చెప్తూ..'మా తల్లిదండ్రులు నాకు ఖర్చుల కోసం నెలకు 1500 డాలర్లు పంపుతారు. గత ఏడాది డాలర్ విలువ రూ.83.5 ఉన్నప్పుడు నా తల్లిదండ్రులకు రూ.1.25 లక్షలు ఖర్చయ్యేవి. ఇప్పుడు అవే 1500 డాలర్లకు వారికి మరో రూ.10 వేలు ఎక్కువగా ఖర్చవుతున్నాయి' అని వివరించారు.

# భారత్‌కు చేరుకున్న రష్యా అధ్యక్షుడు పుతిన్

**న్యూఢిల్లీ:** రెండురోజుల పర్యటన భారత పర్యటన కోసం రష్యా అధ్యక్షుడు వ్లాదిమిన్ పుతిన్ ఢిల్లీకి చేరుకున్నారు. పాలం ఎయిర్‌పోర్ట్‌కు పుతిన్ విమానం చేరుకుంది. ఈ సందర్భంగా ఆయనకు ప్రధాని నరేంద్ర మోదీ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పుతిన్, మోదీ ఆత్మీయ ఆలింగనం చేసుకున్నారు. విమానాశ్రయంలో కళాకారుల నృత్యాలతో సంప్రదాయ స్వాగతం పలికారు. పుతిన్, ప్రధాని మోదీ ఇద్దరు ద్వైపాక్షిక అంశాలపై చర్చించనున్నారు. పుతిన్‌కు గౌరవార్థం గురువారం రాత్రి ప్రధాని విందు ఇవ్వనున్నారు. రేపు ఉదయం 11 గంటలకు రాష్ట్రపతి భవన్‌లో అధికారిక స్వాగతం పలుకున్నారు. అలాగే, 23వ భారత్–రష్యా వార్షిక శిఖరాగ్ర సమావేశంలో పుతిన్ పాల్గొంటారు. ఈ సందర్భంగా అణువిద్యుత్ సహా పలు రంగాల్లో రెండుదేశాల మధ్య కీలక ఒప్పందాలు జరుగనున్నాయి. అంతకు ముందు కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి జేపీ నడ్డా.. రష్యా ఆరోగ్యమంత్రి మిఖాయిల్ మురాష్కోతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆరోగ్య రంగానికి సంబంధించిన అంశాలపై చర్చించారు. ఆరోగ్యరంగంలో ద్వైపాక్షిక సహకారం, భాగస్వామ్యాన్ని పెంపొందించుకునేందుకు అంగీకరించారు.

ఇదిలా ఉండగా.. రష్యా–ఉక్రెయిన్ యుద్ధం తర్వాత పుతిన్ భారత్‌కు రావడం ఇదే తొలిసారి. భారత్–రష్యా 23వ వార్షిక శిఖరాగ్ర భేటీలో భాగంగా మోదీతో సమావేశమవుతారు. భారత్‌తో సంబంధాలు, సహకారాన్ని మరింత పెంపొందించుకునేందుకు ఎదురుచూస్తున్నట్లు గతంలో పుతిన్ పేర్కొన్నారు. ఇంధనం, పరిశ్రమలు, అంతరిక్షం, వ్యవసాయం తదితర రంగాల్లో ప్రాజెక్టులు పూర్తి చేసుకోవడమే లక్ష్యంగా ఇరుదేశాలు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. భారత్ నుంచి దిగుమతులు మరింత పెంచుకునే అంశంపై సైతం చర్చించనున్నట్లు పేర్కొన్నారు. అయితే, ఈ పర్యటన భారత్–రష్యా ద్వైపాక్షిక సంబంధాలతో పాటు ఆర్థిక




సహకారాన్ని గణనీయంగా బలోపేతం చేస్తుందని భారత ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.

అధ్యక్షుడు పుతిన్ వ్యాపారవేత్తలతో కలిసి పర్యటిస్తున్నారు. భారత్.. రష్యాతో తన వాణిజ్య లోటును మెరుగుపరచుకోవాలని ఆశిస్తోంది. ఔషధాలు, ఆటోమొబైల్స్, వ్యవసాయ ఉత్పత్తులు, సముద్ర ఉత్పత్తుల రంగాల్లో సహా రష్యాకు భారత ఎగుమతులను పెంచడానికి అనేక మార్గాలను అన్వేషిస్తున్నది. దాంతో భారత్ ఉత్పత్తులకు భారీ మార్కెట్ ఏర్పడనున్నది. ఉద్యోగాలతో పాటు రైతులకు లాభదాయకంగా ఉండనున్నది. షిప్పింగ్, ఆరోగ్య సంరక్షణ, ఎరువులు, కనెక్టివిటీ రంగాల్లో ఒప్పందాలు, ఎంవోయూలు కుదుర్చుకునే అవకాశాలున్నాయి. ఇరుదేశాల ప్రజల మధ్య సంబంధాలు, సంస్కృతి, శాస్త్రీయ సహకారంలో కూడా మరింత సహకారం పెరుగనున్నది.

**రష్యా అధ్యక్షుడు పుతిన్ రాక.. ఢిల్లీలో హై అలర్ట్..**

రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ రెండు రోజుల భారత పర్యటన సందర్భంగా గురువారం రాజధాని ఢిల్లీకి చేరుకోనున్నారు. ఈ నేపథ్యంలో దేశ రాజధాని చుట్టూ భద్రతా వలయం ఏర్పాటు చేశారు. వీవీఐపీ పర్యటనను దృష్టిలో ఉంచుకుని నగరమంతా హై–అలర్ట్‌లో ఉంచారు. స్పెషల్ వెపన్స్ అండ్ టాక్టిక్స్ (స్వాట్)బృందాలు, ఉగ్రవాద నిరోధక విభాగాలు, స్నిపర్‌లు, త్వరిత–ప్రతిచర్య బృందాలతో కూడిన బహుళ–స్థాయి భద్రతా గ్రిడ్ ఏర్పాటు చేశారు. 5,000 మందికి పైగా పోలీసు సిబ్బందిని మోహరించారు. పుతిన్ రాక మొదలుకొని వెళ్లే వరకూ ఆయన కదలికలన్నింటినీ బహుళ భద్రతా ఏజెన్సీలు ట్రాక్ చేయనున్నాయి. యాంటీ–డ్రోన్ వ్యవస్థలు అమలులో ఉండగా, ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ఎప్పటికప్పుడు సలహాలు జారీ చేయనున్నారు. రాజధాని నగరంలో మోదీ–పుతిన్ చిత్రాలతో కూడిన భారీ హోర్డింగ్‌లు దర్శనమిస్తున్నాయి. పుతిన్ గురువారం సాయంత్రం ఢిల్లీకి చేరుకోనున్నారు. ఈ పర్యటనలో రష్యా అధ్యక్షుడు భారత ప్రధాని నరేంద్ర మోదీతో కలిసి 23వ భారత్–రష్యా వార్షిక వ్యూహాత్మక శిఖరాగ్ర సమావేశంలో పాల్గొననున్నారు. ఈ సమావేశం కేవలం దౌత్యపరమైన అంశాలకు మాత్రమే పరిమితం కాకుండా, దశాబ్దాలుగా కొనసాగుతున్న ఇరు దేశాల ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత పటిష్టం చేయడానికి దోహదపడనుంది. ఈ అధికారిక చర్చలకు ముందు, ప్రధాని మోదీ తన నివాసంలో పుతిన్‌కు ప్రైవేట్ విందు ఇవ్వనున్నారు. ఈ పర్యటనలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో కూడా పుతిన్ సమావేశం కానున్నారు. ఈ శిఖరాగ్ర సమావేశం అజెండా విభిన్న రంగాలలో సహకారాన్ని విస్తరించడంపై దృష్టి సారించింది. ముఖ్యంగా వాణిజ్యం, ఆర్థిక సహకారం, పారిశ్రామిక సహకారం, వినూత్న సాంకేతికతల బదిలీ వంటి అంశాలపై చర్చలు జరగనున్నాయి. శాంతియుత అంతరిక్ష అన్వేషణ, మైనింగ్, ఆరోగ్య సంరక్షణ, కార్మిక వలస కార్యక్రమాలలో కొత్త 'ఆశాజనక ప్రాజెక్టులు' కూడా చర్చల జాబితాలో ఉన్నాయి. రక్షణ రంగంలో ఇరు దేశాల మధ్య బలమైన బంధం ఉన్నప్పటికీ, ఈ పర్యటన ఆర్థిక, సాంకేతిక సహకారాన్ని పెంచడానికి ఒక వేదికగా ఉపయోగపడనుంది.

## ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్...

## 18 మంది మావోయిస్టుల మృతదేహాలు స్వాధీనం

**ఛత్తీస్‌గఢ్‌లో భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య భీకర కాల్పులు**

**బీజాపూర్ జిల్లాలో భీకర పోరుల**

**ముగ్గురు డీఆర్‌జీ జవాన్లు కూడా వీరమరణం**

**ఘటనా స్థలం నుంచి భారీగా ఆయుధాలు, పేలుడు పదార్థాలు స్వాధీనం**



ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. బీజాపూర్ జిల్లాలో భద్రతా బలగాలతో బుధవారం జరిగిన భీకర ఎన్‌కౌంటర్‌లో 18 మంది మావోయిస్టులు మరణించారు. ఈ భీకర కాల్పుల్లో ముగ్గురు భద్రతా సిబ్బంది కూడా వీరమరణం పొందారు. ఈ ఏడాది బస్తర్ ప్రాంతంలో మావోయిస్టులకు ఇదే అతిపెద్ద నష్టమని అధికారులు భావిస్తున్నారు. గంగలూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కేశ్‌కుతుల్ అటవీ ప్రాంతంలో మావోయిస్టులు ఉన్నారన్న పక్కా సమాచారంతో ఈ ఆపరేషన్ చేపట్టారు. డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్ (డీఆర్‌జీ), స్పెషల్ టాస్క్ ఫోర్స్ (ఎస్‌టీఎఫ్), సీఆర్పీఎఫ్ కోబ్రా కమాండోలు సంయుక్తంగా కూంబింగ్ నిర్వహిస్తుండగా మావోయిస్టులు కాల్పులకు తెగబడ్డారు. దీంతో భద్రతా దళాలు దీటుగా స్పందించాయి. చాలా గంటల పాటు సాగిన ఈ పోరులో తొలుత 12 మంది మావోయిస్టులు మృతి చెందినట్టు ప్రకటించారు. గురువారం ఉదయం ఘటనా స్థలంలో జరిపిన గాలింపు చర్యల్లో మరో ఆరు మృతదేహాలు లభించడంతో మృతుల సంఖ్య 18కి చేరింది. ఈ పోరాటంలో డీఆర్‌జీకి చెందిన హెడ్ కానిస్టేబుల్ మోను మోహన్ బడ్డి, కానిస్టేబుల్ దుకారు గోండే, జవాన్ రమేశ్ సోడీ కూడా మరణించారు. వారి మృతదేహాలను బీజాపూర్ హెడ్ క్వార్టర్స్‌కు తరలించి, ఉన్నతాధికారులు, తోటి జవాన్లు ఘనంగా నివాళులర్పించారు. ఘటనా స్థలం నుంచి భారీ ఎత్తున ఆయుధాలు, పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నట్టు బీజాపూర్ ఎస్పీ జితేంద్ర సింగ్ మీనా తెలిపారు. మృతుల గుర్తింపు ప్రక్రియ కొనసాగుతోందని, సమీప అటవీ ప్రాంతంలో గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని ఆయన వెల్లడించారు.

## 'యాసిడ్' కేసుల నిర్లక్ష్యంపై 'సుప్రీం' కన్నెర్ర



**న్యూఢిల్లీ:** దేశ వ్యాప్తంగా యాసిడ్ దాడి కేసుల విచారణలో జరుగుతున్న సుదీర్ఘ జాప్యంపై సుప్రీంకోర్టు గురువారం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఢిల్లీ కోర్టులో 16 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఒక కేసును 'జాతీయ అవమానం'గా ధర్మాసనం అభివర్ణించింది. ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మల్య బాగ్చిలతో కూడిన ధర్మాసనం.. దేశవ్యాప్తంగా అన్ని హైకోర్టులలో పెండింగలో ఉన్న యాసిడ్ దాడి కేసులను నాలుగు వారాల్లోగా విచారణ జరిపి, వివరాలను తమకు సమర్పించాలని ఆదేశించింది. యాసిడ్ దాడి బాధితురాలు షహీన్ మాలిక్ దాఖలు చేసిన ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్)పై విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. రోహిణి కోర్టులో 2009 నుండి పెండింగ్‌లో ఉన్న బాధితురాలి కేసులో పదేపదే జరుగుతున్న ఆలస్యంపై ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. దీనిపై మాలిక్ తన కేసు ఎందుకు ఇంకా ముగియలేదో వివరిస్తూ, ఒక దరఖాస్తును దాఖలు చేయాలని కోర్టు కోరింది. అవసరమైతే కోర్టు స్వయంగా విచారణను కూడా చేపట్టవచ్చని కూడా సూచించింది. సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా దీనిపై స్పందిస్తూ, ఈ తరహా కేసులను త్వరగా పరిష్కరిస్తామని, నేరస్థులు చట్టపరమైన చర్యలను ఎదుర్కోవాల్సి ఉంటుందన్నారు. తక్షణ న్యాయం అందించేందుకు, యాసిడ్ దాడి కేసులను ప్రత్యేక కోర్టులు విచారించడం ఉత్తమమని ప్రధాన న్యాయమూర్తి కాంత్ సూచించారు. అంతేకాకుండా యాసిడ్ దాడి బాధితులను వైకల్యం ఉన్న వ్యక్తులుగా వర్గీకరించాలని, వారు ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందేందుకు వీలు కల్పించాలని మాలిక్ చేసిన విజ్ఞప్తిపై స్పందించాలని కేంద్రానికి సుప్రీంకోర్టు నోటీసు జారీ చేసింది. నిరంతర వైద్య సంరక్షణలో ఉంటూ, బాధితులు ఎదుర్కొంటున్న తీవ్రమైన ఇబ్బందులను మాలిక్ కోర్టు దృష్టికి తీసుకువచ్చారు.

## అమెరికా నుంచి 18,822 మంది భారతీయుల బహిష్కరణ



2009 నుంచి ఇప్పటివరకు 18,822 మంది భారత పౌరులను అమెరికా తమ దేశం నుంచి బహిష్కరించిందని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. వీరిలో ఈ ఏడాది (2025) జనవరి నుంచి ఇప్పటి వరకు 3,258 మందిని వెనక్కి పంపినట్లు తెలిపింది. ఇవాళ రాజ్యసభలో అడిగిన ఓ ప్రశ్నకు విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. మంత్రి అందించిన వివరాల ప్రకారం.. 2023లో 617 మంది, 2024లో 1,368 మంది భారతీయులను అమెరికా బహిష్కరించింది. ఈ ఏడాది వెనక్కి వచ్చిన 3,258 మందిలో 2,032 మంది (సుమారు 62.3 శాతం) సాధారణ కమర్షియల్ విమానాల్లో రాగా, మిగిలిన 1,226 మందిని (37.6 శాతం) యూఎస్ ఇమ్మిగ్రేషన్ అధికారుల ప్రత్యేక చార్టర్ విమానాల్లో భారత్‌కు పంపించారు. ఈ బహిష్కరణల వెనుక మానవ అక్రమ రవాణా (హ్యూమన్ ట్రాఫికింగ్) కీలక కారణంగా ఉందని జైశంకర్ సభకు వివరించారు. దీనిపై జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ)తో పాటు రాష్ట్ర ప్రభుత్వాలు కూడా విచారణ జరుపుతున్నాయని, పంజాబ్‌లో ఈ తరహా కేసులు అత్యధికంగా నమోదయ్యాయని తెలిపారు. ఎన్ఐఏ ఇప్పటివరకు 27 మానవ అక్రమ రవాణా కేసులు నమోదు చేసి, 169 మందిని అరెస్ట్ చేసిందని మంత్రి పేర్కొన్నారు. 132 మందిపై ఛార్జ్‌షీట్లు దాఖలు చేసినట్లు చెప్పారు. ఈ ఏడాది ఆగస్టు 7న హర్యానా, పంజాబ్‌లో ఇద్దరు కీలక ట్రాఫికర్లను, అక్టోబర్ 2న హిమాచల్ ప్రదేశ్‌లో మరో ఇద్దరిని ఎన్ఐఏ అరెస్ట్ చేసిందని జైశంకర్ వివరించారు.

## స్తంభించిన ఇండిగో సేవలు.. !

## సోదరుడు చనిపోయినా వెళ్లేకపోతున్నామని ప్రయాణికుడి ఆవేదన..!




దేశవ్యాప్తంగా ఇండిగో సేవలు స్తంభించాయి. సాంకేతిక సమస్యల కారణంగా సేవలు భారీగా ప్రభావితమయ్యాయి. ఢిల్లీ, ముంబయి, బెంగళూరు సహా పలు నగరాల్లో దాదాపు 300పైగా విమారాలు రద్దయ్యాయి. ఇండిగో విమానాల ఆలస్యం, రద్దు కారణంగా పుణే విమానాశ్రయంలో పరిస్థితి మరింత దిగజారింది. ప్రయాణికుడు సతీశ్ కాలే మాట్లాడుతూ.. తాము ప్రయాణించాల్సిన విమానం ఉదయం 7 గంటలకు షెడ్యూల్ అయ్యింది. విమానం ఆలస్యంగా నడుస్తుందని కానీ, రద్దు చేసినట్లుగా కానీ తమకు ఎలాంటి సమాచారం అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎయిర్‌పోర్ట్‌కు చేరుకునే వరకు.. విమానాశ్రయం పూర్తిగా నిండిపోయిందని.. ప్రయాణికులకు ముందస్తుగానే సమాచారం ఇవ్వాలన్నారు. ఎయిర్‌లైన్స్ సైలెన్స్ స్ట్రయిక్ చేస్తోందని ప్రయాణికుడు మండిపడ్డాడు. ఏవియేషన్ ఇండస్ట్రీలో తమకు ఇప్పటికే గుత్తాధిపత్యం ఉందని చూపించాలనుకుంటున్నారని.. సిబ్బంది లేరని ఇండిగో చెబుతోందని మరో ప్రయాణికుడు ఆగ్రహం వ్యక్తం చేశాడు. ముగ్గురు ప్రయాణికులు స్పృహ కోల్పోయారని.. ప్రభుత్వం ఇండిగోకు ప్రత్యామ్నాయం వెతకాలని సూచించారు. ఎయిర్‌బస్‌లో సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ కారణంగా సమస్యలు వస్తున్నాయని ముంబయికి చెందిన ప్రయాణికుడు సంజయ్ తెలిపారు. రెండు రోజులుగా విమానాలు నిలిచిపోయాయని.. దాంతో కనెక్టింగ్ ఫ్లయిట్‌ను సైతం మిస్ అయినట్లు చెప్పాడు. ఎయిర్‌లైన్, మంత్రిత్వశాఖ సైతం సహాయం చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జుమ్మన్ అలీ ఖాన్ ఆవేదన వ్యక్తం చేశాడు. తన సోదరుడు చనిపోయాడని.. టికెట్ ధరలు రూ.36వేల నుంచి రూ.46వేలకు పెరిగాయని.. అయినప్పటికీ ఇప్పటికీ విమానాలు అందుబాటులేవని వాపోయాడు. తన తల్లిదండ్రులు ఎయిర్‌పోర్ట్‌లోనే ఉండిపోయారని చెప్పాడు. జమ్మూ నుంచి ఢిల్లీకి వెళ్లే విమానం నాలుగు గంటలకుపైగా ఆలస్యంగా నడుస్తుందని సమాచారం ఇచ్చారని.. ఈ విమానం ఎప్పుడు బయలుదేరుతుందో తమకు తెలియదని ఓ ప్రయాణికుడు చెప్పాడు. తొలుత విమానం 10.30 గంటలకు షెడ్యూల్ చేశారని.. మళ్లీ ఢిల్లీ విమానం 15.30 గంటలకు తిరిగి షెడ్యూల్ చేశారని ప్రయాణికుడు చెప్పుకొచ్చాడు. చెన్నైలో కూడా భారీగా విమానాలు ప్రభావితమయ్యాయి. తాను ఇండిగో సేవలతో విసిగిపోయానని.. నిన్న ముంబయి నుంచి కోల్‌కతాకు వెళ్లాల్సిన విమానం రద్దయ్యిందని.. ఆ తర్వాత చెన్నైకి మళ్లించారని.. అక్కడికి చేరుకున్నాక విమానం రద్దయ్యిందని ఓ ప్రయాణికుడు వాపోయాడు. పోర్ట్ బ్లెయిర్ నుంచి కోల్‌కతాకు వెళ్లే విమానం కూడా రద్దయ్యిందని.. విమానాలు ఆలస్యం, రద్దు చేయడం వల్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. విమాన కార్యకలాపాలు ఎప్పుడు సాధారణ స్థితికి చేరుకుంటాయో స్పష్టమైన సమాచారం లేదు.

# ఎన్నికలప్పుడే రాజకీయాలు

-మొదటిపేజీ తరువాయి

ఆదిలాబాద్‌కు ఎయిర్‌బస్ తీసుకొస్తున్నాం. అత్యంత వెనకబడిన ఆదిలాబాద్‌ను అభివృద్ధి చేసే బాధ్యత తీసుకుంటా. ఆదిలాబాద్‌కు నీళ్ల కోసం ప్రాణిహిత?- చేవెళ్ల ప్రాజెక్టు పనులను వైఎస్ ప్రారంభించారు. అత్యంత వెనుకబడిన ఆదిలాబాద్‌ను అభివృద్ధి చేసే బాధ్యత తీసుకుంటా" అని రేవంత్ పేర్కొన్నారు. "జిల్లా అభివృద్ధికి రెండు నెలల్లో ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తాం. మళ్లీ తొందరలోనే ఆదిలాబాద్ వచ్చి సమీక్ష చేస్తాను. ఇంద్రవెల్లిలో యూనివర్శిటీని ఏర్పాటు చేయాలని భావిస్తున్నా. ఓ వైపు అభివృద్ధి, మరోవైపు సంక్షేమాన్ని కొనసాగిస్తున్నాం. బీఆర్ఎస్ హయాంలో ప్రతిపక్షాలకు మాట్లాడే అవకాశం ఇచ్చారా?. మేం అధికారంలోకి వచ్చాక నిరుద్యోగులకు 61 వేల ఉద్యోగాలు ఇచ్చాం. కాళేశ్వరం.. కూలేశ్వరం అయింది. ప్రజల సొమ్ము తిన్నవారు బాగుపడరు" అంటూ రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు.

### అక్రమ సొమ్ము కోసం ఆ కుటుంబంలో గొడవలు జరుగుతున్నాయి

బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఓ కుటుంబం ప్రజల సొమ్మును దోచుకుందని, ఇప్పుడు ఆ కుటుంబంలో అక్రమ సొమ్ము కోసం గొడవలు జరుగుతున్నాయని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కేసీఆర్ కుటుంబాన్ని ఉద్దేశించి ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఆదిలాబాద్ జిల్లాలో ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ,

కేసీఆర్ లక్ష కోట్ల రూపాయలతో కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు మూడేళ్లకే కూలేశ్వరంగా మారిందని ఎద్దేవా చేశారు. ఇప్పుడు బిడ్డ ఒక దిక్కు, కొడుకు ఒక దిక్కు, ఆయన ఎక్కడ పడుకున్నారో ఎవరికీ తెలియదని కేసీఆర్ కుటుంబాన్ని ఉద్దేశించి అన్నారు. ప్రజలను దోచుకున్న వారు బాగుపడినట్లు చరిత్రలో లేదని మండిపడ్డారు. ఈ రోజు నడుస్తున్న చరిత్ర కూడా అదేనని అన్నారు. ఇప్పుడు వారింట్లో జరుగుతోంది పైసల పంచాయితీ తప్ప మరొకటి కాదని అన్నారు.

### అలాంటి వారిని ఎన్నుకోండి

ప్రస్తుతం తెలంగాణలో సర్పంచ్ ఎన్నికలు జరుగుతున్నాయని, మంత్రులతో మాట్లాడి గ్రామాలకు నిధులు తెచ్చే వారిని గెలిపించుకోండని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు.



గొడవలు సృష్టించే వారిని పక్కన పెట్టాలని అన్నారు. ఎన్నికల్లో కూడా అడ్డగోలుగా ఖర్చు పెట్టవద్దని, మీరు అలా ఖర్చు పెడితే అంత ఆదాయం కూడా రాదని అన్నారు. నిధులు ఇస్తామని, గ్రామాలను అభివృద్ధి చేసుకోండని సూచించారు. కేంద్రం వద్దకు తాము వెళ్లి నిధులు తెచ్చుకున్నట్లు, సర్పంచ్‌లు కూడా మంత్రుల వద్దకు వెళ్లి నిధులు తెచ్చుకోగల గాలని అన్నారు. మంచివారిని ఎన్నుకోండి.. నిధులిచ్చే బాధ్యత మాదే అన్నారు. విద్యార్థులు కూడా ఎన్నికలు అంటూ తిరగవద్దని, బాగా చదువుకుని, ఐపీఎస్, ఐఏఎస్, డాక్టర్లు కావాలని అన్నారు. అప్పుడే ఈ రేవంతన్న సంతోషంగా ఉంటాడని అన్నారు.

### ప్రధాని మోదీతో మాట్లాడి ఆదిలాబాద్ వేదికగా ప్రకటన చేస్తున్నా

ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో మాట్లాడిన తర్వాత అదిలాబాద్ వేదికగా ప్రకటన చేస్తున్నానని, సంవత్సరం తిరిగేలోగా ఆదిలాబాద్‌లో విమానాశ్రయ పనులను ప్రారంభిస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. ఆదిలాబాద్ జిల్లాలో రూ.260 కోట్లతో అభివద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ, తాను రెండేళ్లలో ఒక్కరోజు కూడా సెలవు తీసుకోలేదని అన్నారు.

విపక్ష నేతలను కలుపుకుని తాము ముందుకు పోతున్నామని ఆయన అన్నారు. ఎన్నికలు వచ్చినప్పుడే రాజకీయాలు చేయాలని, ఆ తర్వాత ప్రభుత్వ ఫలాలు ప్రజలకు అందించడమే లక్ష్యంగా పెట్టుకోవాలని వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రి విపక్ష ఎమ్మెల్యేలకు మాట్లాడే అవకాశం ఇవ్వలేదని విమర్శించారు. కానీ ఇప్పుడు తాము ప్రతిపక్షాలతో కలిసి ముందుకు సాగుతున్నామని అన్నారు. తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు రావాలని ప్రధాని నరేంద్ర మోదీని ఆహ్వానించానని, దేశంలోని ముఖ్యమంత్రులను కూడా ఆహ్వానిస్తున్నామని వెల్లడించారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు సహకరించుకుని ముందుకు సాగితేనే అభివృద్ధి సాధ్యమని అన్నారు. తాను కాంగ్రెస్ ముఖ్యమంత్రిని కావొచ్చు.. కానీ కేంద్రం సహకారంతో ముందుకు సాగాలని, అందుకే మోదీతో మాట్లాడిన తర్వాత విమానాశ్రయంపై ప్రకటన చేస్తున్నానని రేవంత్ రెడ్డి అన్నారు.

ఎర్రబస్సు కష్టమనుకున్న ఆదిలాబాద్‌కు ఎయిర్ బస్సు తీసుకు వచ్చి, పరిశ్రమలు తీసుకొచ్చే బాధ్యతను తీసుకుంటామని హామీ ఇచ్చారు. అత్యంత వెనుకబడిన ఆదిలాబాద్‌ను అభివృద్ధి చేసే బాధ్యతను తాను తీసుకుంటానని ముఖ్యమంత్రి అన్నారు. రాబోయే రెండు నెలల్లో అభివృద్ధి ప్రణాళికతో మళ్లీ వస్తానని, అధికారులతో సమీక్ష నిర్వహించి, ఆదిలాబాద్‌ను ఆదర్శ జిల్లాగా చేస్తానని అన్నారు.

కన్నతల్లితో సమానమైన సోనియా గాంధీ ఆశీర్వాదం తీసుకుని తాను ఇక్కడకు వచ్చానని రేవంత్ రెడ్డి అన్నారు. ఈ ప్రాంతంలో సున్నపు గనులు ఉన్నాయని, కాబట్టి ఇక్కడకు పరిశ్రమను తీసుకువచ్చి వ్యాపార కేంద్రంగా తయారు చేస్తామని హామీ ఇచ్చారు. తుమ్మిడిహట్టి వద్ద ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు నిర్మించి ఆదిలాబాద్‌కు నీరు ఇస్తామని అన్నారు. విద్య, నీటి పారుదల విషయంలో ఆదిలాబాద్‌పై ప్రత్యేక దృష్టి సారిస్తామని అన్నారు.

ఇక్కడ విశ్వవిద్యాలయం ఏర్పాటుకు సిద్ధమని, కానీ ఎక్కడ నిర్మించాలో జిల్లా ప్రజాప్రతినిధులు కలిసి ఒక నిర్ణయానికి రావాలని సూచించారు. ఆదిలాబాద్‌కు విశ్వవిద్యాలయం ఇచ్చే బాధ్యత నాదే, కానీ ఎక్కడ కావాలో మీరే నిర్ణయించుకోండని అన్నారు. తన ఆలోచన మేరకు ఇంద్రవెల్లి బాగుంటుందని, అయితే ఇది తన సూచన మాత్రమేనని, నిర్ణయం కాదని స్పష్టం చేశారు. ఆడబిడ్డలను కోటీశ్వరులుగా చేసే బాధ్యతను కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటుందని అన్నారు. ఆడబిడ్డలు సంతోషంగా ఉన్నారు కాబట్టే మన వద్ద రెండేళ్లుగా వర్షాలు బాగా కురుస్తున్నాయని, పంటలు సమృద్ధిగా పండుతున్నాయని అన్నారు.

# చంపేస్తున్న చలి...

**అదిలాబాద్ :** చలి తీవ్రత అధికం కావడంతో దేశంలోని అనేక ప్రాంతాల ప్రజలు వణికిపోతున్నారు. దేశంలోని పలు ప్రాంతాల్లో చలి తీవ్రత ఊహించిన దాని కంటే అధికంగా ఉందని వాతావరణ శాఖ అధికారులు చెప్పారు.తెలంగాణ, ఉత్తర కర్ణాటకతో పాటు మధ్య, వాయవ్య, పశ్చిమ, తూర్పు భారతంలోని పలు ప్రాంతాల్లో రానున్న రోజుల్లో చలి తీవ్రత మరింత పెరగనుంది. ఈ నెల నుంచి ఫిబ్రవరి వరకు ఉష్ణోగ్రతలు ఎలా ఉంటాయన్న వివరాలపై భారత వాతావరణ శాఖ ఐఎండీ ఓ రిపోర్టు రిలీజ్ చేసింది. ఆయా ప్రాంతాల్లో పగలతో పాటు రాత్రి ఉష్ణోగ్రతలు సాధారణం కంటే తక్కువగా రికార్డు అవుతాయని చెప్పింది. ఆంధ్రప్రదేశ్‌లో పగటితో పాటు రాత్రి ఉష్ణోగ్రతలు సాధారణం లేదా అంత కంటే అధికంగా రికార్డు అవుతాయని పేర్కొంది. ఈ నెల దక్షిణాదిన సాధారణం లేదా అంతకంటే అధికంగా వర్షపాతం రికార్డు అవుతుందని చెప్పింది.ఉత్తర కోస్తాలో సాధారణం కంటే అధికంగా, ఏపీలోని మిగతా ప్రాంతాల్లో సాధారణ వర్షపాతం రికార్డు అవుతుందని తెలిపింది. ఈ సంవత్సరం వర్షాలు సమృద్ధిగా కురవడంతో ఇప్పటికే వాతావరణం చల్లబడింది. దానితో పాటు లా నినా ప్రభావంతో చలి గాలులు పెరుగుతాయని ఐఎండీ చెప్పింది. చలి పెరగడంతో



వృద్ధులు, చిన్నారులతో పాటు గుడిసెల్లో నివసించే సంచార జాతుల వారు సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపింది.

# వర్కింగ్ ప్రెసిడెంట్ చేస్తే పదవి ఖాయం

**హైదరాబాద్ :** డీసీసీల నియామకం అయిపోయింది. పార్టీ పదవులు ఒక్కొక్కటిగా భర్తీ అయిపోతున్నాయ్. ఇక పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ పోస్టులు మాత్రమే మిగిలాయి. హెవీ కాంపిటీషన్ ఉండటంతో..వర్కింగ్ ప్రెసిడెంట్ల నియామకాన్ని ఇన్నాళ్లు హోల్డ్ లో పెట్టారు. ఆల్ ఆఫ్ సడెన్ గా పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఇచ్చిన హింట్ తో రేసు మొదలైందట. వర్కింగ్ ప్రెసిడెంట్ పోస్టు కోసం లాబీయింగ్ స్టార్ట్ చేశారట లీడర్లు. కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రేసులో ఉన్నదెవరు? ఛాన్స్ దక్కే నేతలెవరు?తెలంగాణ కాంగ్రెస్ లో మరోసారి పదవుల పందేరం మొదలైంది. వరుసగా ఒక్కొక్కటిగా పార్టీ పదవులను భర్తీ చేస్తూ వస్తోంది ఏఐసీసీ. ఈ మధ్య కాలంలో వైస్ ప్రెసిడెంట్లు, పొలిటికల్ అఫైర్స్ కమిటీ, పొలిటికల్ అడ్వైజరీ కమిటీ, జనరల్ సెక్రటరీలు..లేటెస్ట్ గా డీసీసీ డీసీసీ ప్రెసిడెంట్లను నియమించారు. ఇక ఫైనల్ గా మిగిలింది ఒక్క వర్కింగ్ ప్రెసిడెంట్ పోస్టులు మాత్రమే. ఈ కీలకమైన పదవుల కోసం కాంగ్రెస్ పార్టీలో తీవ్ర పోటీ ఉంది. కీలకమైన నేతల మధ్య ఏకాభిప్రాయం రాకపోవడంతో ఇన్నాళ్లు హోల్డ్ లో పెట్టారు. అయితే గాంధీభవన్ లో జరిగిన పార్టీ ఎగ్జిక్యూటివ్ మీటింగ్ లో పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కీలక కామెంట్స్ చేశారు. త్వరలో వర్కింగ్ ప్రెసిడెంట్ పోస్టులను కూడా భర్తీ చేస్తామని చెప్పారు. దీంతో వర్కింగ్ ప్రెసిడెంట్ పోస్ట్ కోసం నేతలు మరోసారి లాబీయింగ్ స్టార్ట్ చేశారట.కాంగ్రెస్ పార్టీలో పీసీసీ తర్వాత వర్కింగ్ ప్రెసిడెంట్ పోస్టు అత్యంత కీలకమైనది. ఈ పోస్టులో గతంలో పని చేసిన వారందరూ ఇప్పుడు కీలకమైన పోస్టులో ఉన్నారు. ప్రస్తుతం సీఎంగా ఉన్న రేవంత్ రెడ్డి కూడా కాంగ్రెస్ లోకి రాగానే



వర్కింగ్ ప్రెసిడెంట్ గా పని చేశారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, అజారుద్దీన్ కూడా వర్కింగ్ ప్రెసిడెంట్ గా చేసిన వారే. ప్రస్తుతం పీసీసీ చీఫ్ గా ఉన్న మహేష్ కుమార్ గౌడ్ కూడా లాస్ట్ టర్మ్ లో వర్కింగ్ ప్రెసిడెంట్ గా చేశారు. ఇలా వర్కింగ్ ప్రెసిడెంట్ గా కీలకమైన నేతలే పని చేయడంతో ఇప్పుడు ఈ పోస్ట్ కు ఫుల్ డిమాండ్ ఏర్పడింది. ఈ సారి వర్కింగ్ ప్రెసిడెంట్లను సామాజిక వర్గాల వారీగా కీలకమైన వ్యక్తులకు ఛాన్స్ ఇవ్వాలని పార్టీ ఆలోచన చేస్తోంది.వర్కింగ్ ప్రెసిడెంట్ పోస్టు కోసం సామాజికవర్గాల వారీగా ఈసారి ఓసీ, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల నుంచి ఒక్కొక్కరికి అవకాశం ఇవ్వాలని పార్టీ ఆలోచన చేస్తోందట. ఒక్కో సామాజిక వర్గం నుంచి ఒక్కరికి ఛాన్స్ ఉండటంతో..పోటీలో మాత్రం చాలా మంది క్యూలో ఉన్నారట. రెడ్డి సామాజికవర్గం నుంచి పలువురు కీలక నేతలు పోటీ పడుతున్నారు. సీఎం రేవంత్ రెడ్డికి అత్యంత సన్నిహితులు భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, రోహిన్ రెడ్డితో పాటు వరంగల్ వెస్ట్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కూడా రేసులో ఉన్నారట.నాయిని రాజేందర్ రెడ్డికి వైస్ ప్రెసిడెంట్ గా అవకాశం ఇచ్చినా..ఆయన ఆ పోస్టును తీసుకునేందుకు ససేమిరా అంటున్నారు. ఇక ఎంపీ చామల అయితే వర్కింగ్ ప్రెసిడెంట్ పోస్ట్ కోసం గట్టి ప్రయత్నాలే చేస్తున్నారు. ఫైనల్ గా రోహిన్ రెడ్డికి అవకాశం ఇస్తారని కాంగ్రెస్ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ఇక బీసీ సామాజికవర్గం నుంచి టీఎస్ఎండీసీ కార్పొరేషన్ ఛైర్మన్ ఈరవత్రి అనిల్ కుమార్, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ వర్కింగ్ ప్రెసిడెంట్ పోస్ట్ కోసం ప్రయత్నిస్తున్నారట.ఎస్సీ సామాజికవర్గం నుంచి మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ లాబీయింగ్ చేస్తున్నారట. ఎస్టీ సామాజికవర్గం నుంచి ఎంపీ బలరాం నాయక్ రేసులో ఉన్నారని అంటున్నారు. ఎంపీ బలరాం నాయక్ పీసీసీ చీఫ్ పోస్ట్ కోసం ప్రయత్నాలు చేసినా..వర్క్ ఔట్ కాలేదని..దాంతో వర్కింగ్ ప్రెసిడెంట్ పోస్ట్ ఇవ్వాలని పట్టుబడుతున్నారట. ఇక ఫైనల్ గా మైనారిటీ కోటాలో ఫిరోజ్ ఖాన్, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, ఖమ్మం మాజీ డీసీసీ అధ్యక్షుడు జావిద్ రేసులో ఉన్నారనే ప్రచారం జరుగుతోంది. ఈ కీలకమైన పోస్టు ఎవరెవరికి దక్కుతుందనేది చూడాలి

## అనుముల రేవంత్ రెడ్డి కాదు.. అవినీతి అనకొండ

-మొదటిపేజీ తరువాయి

పరిశ్రమలు పెట్టి ఉపాధి కల్పించాలన్న నిబంధనలతోనే ఆ భూములను ఇచ్చారని గుర్తుచేశారు. మార్కెట్‌లో గజం ధర లక్షన్నర రూపాయలు పలుకుతుంటే ప్రభుత్వం మాత్రం కేవలం రూ.4000కు ప్రైవేట్ వ్యక్తులకు అప్పజెప్తున్నదని విమర్శించారు.

హైదరాబాద్ నగరంలో ఇండ్లకు, పాఠశాలలు, దవాఖానలు, చివరికి స్మశానాలకు స్థలం లేదు.. కానీ ప్రైవేట్ వ్యక్తులకు 9300 ఎకరాల భూమిని ప్రభుత్వం అప్పనంగా ఇస్తామంటున్నదని మండిపడ్డారు. ఈ 9300 ఎకరాల భూములను తిరిగి వెనక్కి తీసుకొని అక్కడ కాంగ్రెస్ చెప్తున్న ఇందిరమ్మ ఇండ్లు, యంగ్ ఇండియా స్కూళ్లు, హాస్పిటళ్లు కట్టాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో స్థలం లేదని చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటిదాకా ఒక్క ఇందిరమ్మ ఇల్లు కూడా కట్టలేదన్నారు. ఇక్కడ ఉన్న కంపెనీలు తరలి వెళ్తే హైదరాబాద్ నగరంలో వాటిపైన ఆధారపడిన లక్షల మంది ఉపాధి పోతుందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఈ కుంభకోణాన్ని ప్రజలకు వివరించేందుకే పారిశ్రామిక వాడల్లో పర్యటిస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రైవేట్ వ్యక్తులకు ఇస్తున్న భూముల ధర నిర్ధారణ, దాని వెనుక ఉన్న అసలు నిజాలు నిర్ధారణ జరగాలన్న ఉద్దేశంతోనే ఈ పర్యటనలు చేస్తున్నామని వెల్లడించారు. ఈ అంశాన్ని బీఆర్ఎస్ ఇక్కడితో వదిలిపెట్టదని, కాంగ్రెస్ పార్టీ హిల్ట్ పాలసీ కుంభకోణంపై త్వరలో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేస్తామన్నారు. నగరంలోని కాలనీల ప్రజలకు ఈ అంశాన్ని వివరిస్తామని తెలిపారు. రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహిస్తామన్నారు. ప్రజా సంఘాలు, ప్రతిపక్ష పార్టీలను కలుపుకొని ముందుకు పోతామని చెప్పారు. అనుముల రేవంత్ రెడ్డి కాదని, అవినీతి అనకొండ అని విమర్శించారు. 9300 ఎకరాల ప్రభుత్వ భూమిపై కన్నేసి లక్షల కోట్ల రూపాయలు దోచుకొని ఢిల్లీకి మూటలు పంపడానికి చేస్తున్న ఈ స్కామ్ ను బీఆర్ఎస్ అడ్డుకుంటుందని స్పష్టం చేశారు. హిల్ట్ పాలసీని వెనక్కి తీసుకొని లక్షల కోట్ల విలువచేసే ప్రజల భూమిని కాపాడే దాకా తమ పోరాటం కొనసాగుతుందన్నారు. ఇది కేవలం ఆరంభం మాత్రమేనని చెప్పారు. అవసరమైతే న్యాయపోరాటం చేస్తామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రాగానే ఈ పాలసీది రద్దు చేస్తామని, అవసరమైతే దీనికోసం ఒక చట్టాన్ని తీసుకువస్తామని వెల్లడించారు.

రేవంత్ రెడ్డి భూ కుంభకోణంలో భాగస్వాములు కావద్దని పారిశ్రామికవేత్తలకు విజ్ఞప్తి చేశారు. ఎవరైనా అత్యాశకు వెళ్లి ప్రభుత్వానికి డబ్బులు కడితే అటు పారిశ్రామిక భూములతో పాటు డబ్బులు కూడా పోతాయనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ఇంతటి భారీ కుంభకోణాన్ని, దోపిడీని చూసి తట్టుకోలేక తెలంగాణ పట్ల ప్రేమ ఉన్న తెలంగాణ బిడ్డ మాకు సమాచారం ఇచ్చారని వెల్లడించారు. ప్రభుత్వం చేస్తున్న దోపిడీపై తాము అడుగుతున్న ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా, సమాచారం లీక్ అయిందంటూ ప్రభుత్వం బాధపడుతున్నదని విమర్శించారు. చిత్తశుద్ధి ఉంటే తమ ప్రభుత్వం చేస్తున్న దోపిడీపై ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. జీడిమెట్ల ప్రాంతంలో గజానికి మార్కెట్ ధర లక్ష రూపాయలుగా ఉంది. కానీ ప్రభుత్వం మాత్రం కేవలం రూ.4000కే భూమిని పూర్తిగా ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెడతామని చెబుతున్నదని విమర్శించారు. ఇది కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కుంభకోణానికి ఇది నిదర్శన మన్నారు. భూముల దోపిడీ ఆర్నెళ్లుగా జరుగుతున్నదని, పాలసీ ఇప్పుడు బయటకు వచ్చిందని చెప్పారు. ప్రభుత్వం చేస్తున్న భూదోపిడీని కార్మిక సంఘాలు అడ్డుకోవలన్నారు.

## సెంటిమెంట్ రగిల్చి లబ్ధిపొందే యత్నం

-మొదటిపేజీ తరువాయి

కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేసినా అవినీతి అని ఆరోపణలు చేయడం అలవాటుగా మారిందని టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ విమర్శించారు. కాగా.. ఉమ్మడి ఏపీ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య 4వ వర్ధంతి సభను రవీంద్రభారతిలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ దయానంద్, కాంగ్రెస్ సీనియర్ నేత వీహెచ్, జగ్గారెడ్డి, వైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత, టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఉప్పల్ శ్రీనివాస్ గుప్తా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రోశయ్య చిత్రపటానికి నేతలు నివాళులర్పించారు. రోశయ్య వర్ధంతి సందర్భంగా వి.హనుమంతరావును రోశయ్య మెమోరియల్ ట్రస్ట్ సత్కరించింది. అలాగే రోశయ్య మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎంపిక చేసిన పేద విద్యార్థులకు మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రి పొన్నం ప్రభాకర్ స్కాలర్ షిప్‌లు అందజేశారు.

## మాట తప్పని,మడమ తిప్పని నాయకుడు మొహమ్మద్ ఇలియాజుద్దీన్


**ఇచ్చిన మాటకు కట్టుబడి యువ అభ్యర్థుల నామినేషన్ ఫీజులు చెల్లింపు..**



**మంచిర్యాల,డిసెంబర్04 (సూర్యరేఖ)** ఇచ్చిన మాట తప్పకుండా మడమ తిప్పకుండా మాటకు కట్టుబడి యువ అభ్యర్థుల నామినేషన్ ఫీజులు చెల్లింపు చేశాడు.చెన్నూర్ అసెంబ్లీ ఇండియన్ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ మొహమ్మద్ ఇలియాజుద్దీన్,జైపూర్ మండలం యువత రాజకీయాల్లోకి రావాలనే లక్ష్యంతో ప్రకటించిన పథకానికి మంచి స్పందన లభిస్తోంది. చెన్నూర్ అసెంబ్లీ ఇండియన్ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ మొహమ్మద్ ఇలియాజుద్దీన్ ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ ఇప్పటికే కొంతమంది యువ అభ్యర్థుల నామినేషన్ డిపాజిట్ రుసుములను స్వయంగా చెల్లించారు.మండలం వ్యాప్తంగా సర్పంచ్ మరియు వార్డ్ మెంబర్‌గా పోటీ చేయాలనుకున్న 18-35 సంవత్సరాల మధ్య ఉన్న ఎస్సీ,ఎస్టీ బీసీ జనరల్ యువ అభ్యర్థులు ముందుకు రావడంతో,వారి ఆర్థిక భారాన్ని తగ్గించి రాజకీయాల్లోకి రావడానికి ప్రోత్సాహకంగా అవకాశం కల్పించాలనే ఉద్దేశ్యంతో ఆయన ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఇలియాజుద్దీన్ ఇప్పటికే కొన్ని గ్రామాల యువ అభ్యర్థులకు సర్పంచ్ పోస్టుకు రూ 1,000,రూ 2,000, వార్డ్ మెంబర్ పోస్టుకు రూ.250 రూ.500 నామినేషన్ ఫీజులను వ్యక్తిగతంగా చెల్లించారు.యువతకు సర్పంచ్‌గా గెలవడం ద్వారా ప్రజలకు ప్రత్యక్ష సేవ చేసే పెద్ద అవకాశం మాత్రమే కాదు,ప్రభుత్వం అందించే నెల జీతం రూ.7,500 కూడా లభిస్తుందని ఆయన ప్రత్యేకంగా తెలియజేశారు.దీంతో గ్రామ స్థాయిలో నాయకత్వం వహించాలని అనుకునే యువతలో మరింత ఆసక్తి పెరుగుతోందని జైపూర్ మండలం అభివృద్ధికి యువ శక్తి అత్యవసరమని ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నానని,నామినేషన్ రుసుము కారణంగా యువత వెనుకకు తగ్గకూడదని,నామినేషన్ ఫీజు భరించి ఇప్పటివరకూ కొందరి ఫీజులు చెల్లించానాని,ఇంకా దరఖాస్తు చేసుకునే యువతను కూడా నేను పూర్తిగా ప్రోత్సహిస్తానని"మొహమ్మద్ ఇలియాజుద్దీన్ తెలిపారు.యువ అభ్యర్థుల కోసం ప్రత్యేక హెల్ప్‌లైన్ నంబర్లు ఏర్పాటు చేశామని తెలిపారు. నామినేషన్ ఫీజులు,వివరాల కోసం 99126 92863, 98484 61734,89789 90517 అభ్యర్థులు పైన పేర్కొన్న నంబర్లను సంప్రదించవచ్చని పేర్కొన్నారు.

# గ్రామ పంచాయితీ ఎన్నికల పోలింగ్ ను ఎన్నికల నియమ నిబంధనలు,నియమావళిని పారదర్శకంగా అమలు చేయాలి



రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణికుముదిని..

**కామారెడ్డి,డిసెంబర్ 04(సూర్యరేఖ)** గ్రామ పంచాయితీ ఎన్నికలలో భాగంగా సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు 3విడతలుగా జరగనున్న పోలింగ్ ప్రక్రియలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అన్నారు.గురువారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు - కలెక్టర్లు, జిల్లా పంచాయతీ అధికారులతో పోలింగ్ ప్రక్రియ నిర్వహణ ఎన్నికల కమిషనర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ. 2వ సాధారణ పంచాయతీ ఎన్నికలు-2025 నేపథ్యంలో పోలింగ్ ప్రక్రియ ఎన్నికల ప్రవర్తన నియమావళిని సమర్థవంతంగా అమలు చేయాలని సర్పంచ్,వార్డు సభ్యుల స్థానాల చివరి విడత నామినేషన్ల ప్రక్రియలో జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు.3వ విడతలో నిర్వహించే ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.నిబంధనల ప్రకారం ఎన్నికల ప్రకటన, ఫారాలు జారీ చేయాలని,ఉప సర్పంచ్ ఎన్నిక పరోక్షంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ, ఫారం 14,20 వినియోగంపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.నామినేషన్ల ప్రక్రియలో నెలకొన్న సమస్యలు అందిన ఫిర్యాదుల పరిష్కారంపై సత్వరమే చర్యలు తీసుకోవాలని సూచించారు. నివేదికలు,టి -పోల్ ఎంట్రీలు,రికార్డులు,మిస్ మ్యాచ్ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందని, స్టేజ్ 2ఆర్.ఓ.ల కోసం ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని సర్పంచ్ స్థానాల ఎన్నిక మొదటి విడతలో(11) స్థానాలు ఏకగ్రీవం,(156)స్థానాలలో పోలింగ్ నిర్వహించడం జరుగుతుంది.

# పారిశ్రామికవాడల భూములను కొల్లగొట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర

**కార్మికులకు తీవ్ర అన్యాయం చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి**

**పారిశ్రామికవాడల్లో లక్షల కోట్ల విలువైన భూములను దోచుకునే కుట్ర..**

**పరిశ్రమల భూముల్లో 50 శాతం ప్రజా అవసరాలకే కేటాయించాలి :**

**మాజీ మంత్రి పి.సబితాఇంద్రారెడ్డి ఆరోపణ**





**రాజేంద్రనగర్,డిసెంబర్04(సూర్యరేఖ)** కాంగ్రెస్ పాలకులు పారిశ్రామికవాడలను నిర్వీర్యం చేసి కార్మికులను రోడ్డుపై పడేసే ప్రయత్నం చేస్తున్నారని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని కాటేదాన్ పారిశ్రామికవాడలో కోట్లాది రూపాయల విలువైన భూములను దోచుకునే కుట్రకు తెరలేపారని ఆరోపించారు.గురువారం రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి,మాజీ శాసన మండలి చైర్మన్ స్వామిగౌడ్,మాజీ గ్రంథాలయ చైర్మన్ వెంకటరమణారెడ్డి,మైలార్ దేవ్‌పల్లి డివిజన్ అధ్యక్షులు ఎస్.వెంకటేష్,లు స్థానికంగా పర్యటించారు.గులాబీ సైనికులతో కలిసి పర్యటించి నిజ నిర్ధారణ చేశారు.బిఆర్ఎస్ పోరు బాటగా పారిశ్రామిక వాడలను సందర్శించి కార్మికులతో ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.. హిల్ట్ చట్టంతో వేలాది మంది కార్మికులు ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉందని,పారిశ్రామిక భూములను ప్రయివేటు వ్యక్తులకు కట్టబెట్టే కుట్ర జరుగుతోందన్నారు. రిజిస్ట్రేషన్ ఫీజును 30 శాతం చెల్లిస్తే క్రమబద్ధీకరిస్తామనడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. హైదరాబాద్ లో ఉన్న 22 పారిశ్రామికవాడలలో ఉన్న సుమారు 9 వేల ఎకరాల భూముల మార్పుకు తెచ్చిన 27 జీవోను వెంటనే రద్దు చేయాలని సబితమ్మ గారు డిమాండ్ చేశారు. ఫ్యాక్టరీలో పని చేస్తున్న కార్మికులు సబితమ్మ ముందు వారి సమస్యలను గోడు వెళ్ళబోసుకున్నారు.రూ.5 లక్షల కోట్ల భారీ కుంభకోణానికి కాంగ్రెస్ ప్రభుత్వం తెరతీసిందన్నారు. రేవంత్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలపై నిరంతరం ప్రజల తరపున పోరాడుతామన్నారు.ఎన్నో ఏండ్ల నుండి ఈ పరిశ్రమలో శ్రమిస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నామని,పరిశ్రమలను తరలిస్తే తమ కుటుంబ పోషణ భారమై తమకు మరణమే శరణమని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ముఖ్యమంత్రి నిర్ణయం వల్ల తమ పిల్లల చదువులు ఇక్కడే,వారి ఉద్యోగాలు,ఇక్కడే చిన్న చితక అప్పు చేసి చిన్న నివాసాలు కట్టుకొని జీవనం సాగిస్తున్నామని ఆవేదన చెందారు. ఇప్పుడు ఎక్కడో పరిశ్రమలు తరలిస్తే ఎలా అని మాజీ మంత్రికి చెప్పుకొని వాపోయారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం మేము సైతం పోరాడామని,కొత్త రాష్ట్రం వస్తే తమ బతుకులు మారుతాయేమో అనుకున్న కొన్ని రోజులల్లోనే మాకు నాశనం చేసే ఈ జీఓ తీసుకొని వచ్చి తమ బతుకులు నాశనం చేయడం ఈ ప్రభుత్వానికి ఏ మాత్రం తగదు అని తీవ్రకంఠంతో కార్మికుల తెలుపగా సబితమ్మ వారికి తగిన న్యాయం చేస్తామని,మీకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ కార్పొరేటర్ అర్చన జయప్రకాష్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సుభాష్ రెడ్డి,రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షుడు పి.ధర్మా రెడ్డి,పోయిల జీవన్ దాస్,ముక్రమ్ ఖాన్, జయరుద్దీన్,రమేష్ ముదిరాజ్,లక్ష్మీ రాజ్,రావుల జంగయ్య కురుమ రాము యాదవ్,యూత్ అధ్యక్షులు అక్కెం రఘు యాదవ్,రాజేష్ యాదవ్,విద్యార్థి విభాగం అధ్యక్షులు మధుచారి ఎడ్లకాడి సూర్యం, గుమ్మడి కుమార్,మైసిరెడ్డి, కొంపల్లి జగదీష్ జి.రాజు,చికెన్ సునీల్ రాజు బాలరాజు ఈశ్వర్, శ్రీకాంత్ రెడ్డి నయీముద్దీన్ చిరంజీవి సరిత, అరుణ రెడ్డి,పుష్ప సుగుణమ్మ పద్మ, భాగ్యమ్మ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పర్ పల్లిలో మూగజీవాన్ని (గుర్రాన్ని)హింసిస్తూ రోడ్డుపైనే హంగామా

**రెచ్చిపోయిన పోకిరీలు..**

**రెండు బైకులపై ఆరుగురు**

**యువకుల ప్రయాణం..**



**రాజేంద్రనగర్,డిసెంబర్04(సూర్యరేఖ)**నగర శివారు రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ఉప్పర్ పల్లిలో పోకిరి యువకులు రెచ్చిపోయారు.డైరీ ఫార్మ్ చౌరస్తా నుండి మెహదీపట్నంకు వెళ్లే దారిలో నోరులేని మూగజీవాన్ని (గుర్రాన్ని) హింసిస్తూ రోడ్డుపై హంగామా సృష్టించారు. గుర్రాన్ని కర్రతో కొడుతూ ప్రధాన రహదారిపై తీసుకువెళ్లారు.రెండు ద్విచక్ర వాహనాలపై ఆరుగురు యువకులు ప్రయాణిస్తూ గుర్రంపై మరో యువకుడు కూర్చొని చెలరేగిపోయారు. రోజు ప్రమాదాల భారిన పడి ఎంతోమంది మృతి చెందుతున్న పోకిరిలు తమకేమీ పట్టదని వ్యవహరిస్తూ రోడ్డుపైనే విర్రవీగారు.దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పోకిరిలను గుర్తించి పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## దత్త జయంతి సందర్భంగా సాయిభోజన్ దుప్పట్ల పంపిణీ



**బెల్లంపల్లి, డిసెంబర్ 4 (సూర్య రేఖ)** బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో దత్త జయంతి సందర్భంగా బాయిజమ్మ సాయి సేవా ట్రస్టు ఆధ్వర్యంలో సాయిభోజన్ అన్నదానం,దుప్పట్ల పంపిణీ కార్యక్రమాలు నిర్వహించారు. దాతల సహకారంతో జరిగిన ఈ సేవా కార్యక్రమాలను ట్రస్ట్ వ్యవస్థాపకులు,ప్రముఖ విద్యావేత్తలు డాక్టర్ కాంపల్లి శంకర్-రాజేశ్వరి వివరించారు.బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణులు బాలింతలు డయాలిసిస్ రోగులు,ఇతర అన్నార్థులు సాయిభోజన్ అన్నదానం వినియోగించుకున్నారు.ఆకలితో ఉన్నవారికి అన్నదానం చేయడం పట్ల అందరూ సంతృప్తి వ్యక్తం చేస్తూ ట్రస్ట్ సభ్యులు,దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.చలికాలం నేపథ్యంలో 100 పడకల ఆసుపత్రిలో గర్భిణులు బాలింతలకు దుప్పట్లు పంపిణీ చేశారు.తమ అవసరాన్ని గుర్తించి దుప్పట్లు అందించినందుకు ట్రస్ట్ సహకారానికి లబ్ధిదారులు ధన్యవాదాలు తెలియజేశారు.సేవే ధ్యేయంగా వివిధ సందర్భాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ట్రస్ట్ వ్యవస్థాపకులు తెలిపారు.నిత్య అన్నదానం,ప్రతి మంగళవారం మహా అన్నదానం,గిరిజన గ్రామాల్లో అన్నదానం,దుప్పట్లు-బట్టల పంపిణీ వంటి కార్యక్రమాలు నిరంతరంగా కొనసాగుతున్నాయని వివరించారు.అన్నదానం చేద్దాం కలిసిరండి ఆకలితో ఉన్న వారిని ఆదరించి అన్నదానంతో తృప్తి పరచాలని ట్రస్ట్ తరపున పిలుపునిచ్చారు. సేవే లక్ష్యం,సేవే మార్గంగా ట్రస్ట్ పనిచేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్,సభ్యులు జేరిపోతుల చంద్రకళ,సేవకులు పి.తిరుపతి డి.మధుకర్,డి.మారుతి ఎం.ప్రవీణ్, బి.మహేష్,ఎస్డి షహీన్, జి.వెంకటేష్ సుమలత,నల్ల శ్రీనివాస్,దాతలు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు అండగా ఉంటాం

**రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**



**రాజేంద్రనగర్,డిసెంబర్04(సూర్యరేఖ) :** దివ్యాంగులకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని రాజేంద్రనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్ అన్నారు.రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయంలో ప్రపంచ వికలాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన పట్టణ వికలాంగుల సాధికారిత కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పాల్గొన్నారు. దివ్యాంగుల ఆర్థిక సాధికారతను పెంపొందించే లక్ష్యంతో, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ వికలాంగుల సంఘాలకు సంబంధించిన బ్యాంక్ లింకేజీ చెక్కులను స్వయంగా పంపిణీ చేశారు.దివ్యాంగులు తమ జీవనోపాధిని మెరుగుపరుచుకోవడానికి ఈ నిధులను సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఆకాంక్షించారు.ఈ సందర్భంగా వికలాంగుల విజయోత్సవాలను నిర్వహించి,వివిధ రంగాలలో రాణించిన ఆదర్శ వికలాంగులకు సన్మానం చేసి,వారిని గౌరవించారు.ఎమ్మెల్యే దివ్యాంగుల నుంచి నేరుగా వారి సమస్యలు,ఫిర్యాదులు పరిష్కరించాల్సిన సమస్యలు అడిగి తెలుసుకున్నారు.సహాయక పరికరాల పంపిణీ,సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు.రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమం,సాధికారతకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని వారిని సామాజిక జీవనంలో భాగం చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ గారు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ డీసీ సురేందర్ రెడ్డి,మెప్మా అధికారులు, మున్సిపల్,మండల స్థాయి నాయకులు వికలాంగుల సంఘాల ప్రతినిధులు,పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## లవర్ చనిపోయాడని...

## సూసైడ్

**మెదక్ :** ఇటీవల ప్రేమ జంటల ఆత్మహత్యలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. టీనేజ్ ప్రేమలను పెద్దలు ఒప్పుకోకపోవడమో.. పెళ్లికి నిరాకరించడమో.. కారణమేదైనా ఒకరిని విడిచి మరొకరు ఉండలేక రెండు పదుల వయస్సు దాటకుండానే దారుణ నిర్ణయాలు తీసుకుంటున్నారు. నిలువునా ప్రాణాలు తీసుకుంటున్నారు. తాజాగా సిద్దిపేట జిల్లాలో ప్రియుడు అనారోగ్యంతో చనిపోగా నువ్వులేని జీవితం నాకు వద్దు అని ఓ ప్రియురాలు ఆత్మహత్య చేసుకుంది. ప్రేమించిన వ్యక్తి మృతి చెందాడని మనస్తాపంతో ఓ యువతి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన సిద్ధిపేట జిల్లా కుకునూ రుపల్లి గ్రామంలో చోటు చేసుకుంది.వివరాల్లోకి వెళ్తే కుకునూరుపల్లి గ్రామానికి చెందిన ఆశని శంకర్ మేస్త్రీగా పనిచేస్తు జీవనం కొనసాగిస్తున్నాడు..శంకర్ కు ఒక కుమారుడు, కుమార్తె ఆశని శ్రావణి(18) ఉన్నారు.శ్రావణి ఇంటర్ పూర్తిచేసి ఇంటి దగ్గరే ఉంటూ కూలీ పనులకు వెళుంది. శంకర్ తన కుటుంబ సభ్యులకు ఆరోగ్య సమస్య,కుటుంబ సమస్యలు ఉండటంతో దౌల్తాబాద్ మండలం మల్లేశం పల్లికి చెందిన కుమ్మరి మహేష్ అలియాస్ రహీమ్ బాబా వద్దకు వెళ్లేవారు. ఈ క్రమంలో శ్రావణికి అక్కడ మహేష్‌తో పరిచయం ఏర్పడి ఆది ప్రేమగా మారింది. ఇటీవల నాలుగు రోజుల క్రితం మహేష్ అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో శ్రావణి సరిగ్గా ఇంట్లో తినకపోవడాన్ని గమనించిన కుటుంబసభ్యులు శ్రావణిని అడగగా మహేష్‌ని ప్రేమించానని.. అతన్ని పెళ్లి చేసుకోవాలనుకున్నానని తెలిపింది. అంతలోనే మహేష్ మృతి చెందాడని మనస్థాపం చెందింది. ఇంట్లో ఎవరూ లేని సమయంలో శ్రావణి చీరతో ఫ్యాన్‌కు ఉరివేసుకుంది. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే శ్రావణి మృతి చెందిందని వైద్యులు తెలిపారు. ఆమె మృతితో శ్రావణి కుటుంబ సభ్యులు శోక సముద్రంలో మునిగిపోయింది.

సూర్య
శుక్రవారం 5 డిసెంబర్ 2025

# రౌడీ షీటర్ల కదలికలపై కఠిన నిఘా







## అర్ధరాత్రి ఆకస్మిక తనిఖీ చేసిన మంచిర్యాల డీసీపీ ఎ.భాస్కర్

**బెల్లంపల్లి,డిసెంబర్04(సూర్యరేఖ)** గ్రామపంచాయతీ ఎన్నికలు దగ్గరపడుతుండగా అసాంఘిక కార్యకలాపాలతో ప్రజలను బెదిరించే రౌడీషీటర్లపై కఠిన చర్యలు తప్పవని మంచిర్యాల డీసీపీ ఎ.భాస్కర్ హెచ్చరించారు.బుధవారం అర్ధరాత్రి తాళ్లగురిజాల పోలీస్ స్టేషన్ పరిధిలోని కన్నాల గ్రామంలో రౌడీషీటర్ల ఇండ్లపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించి వారి కదలికలను పరిశీలించారు.డీసీపీ అర్ధరాత్రి దాడులతో దొంగలు గజగజలాడే పరిస్థితి. రౌడీలకు భయం భయం.! రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని సత్ప్రవర్తన పాటించాలని ఎవరైనా గొడవలకు దిగితే పీడీ చట్టంతో జైలుకి వెళ్లడం తప్పదని హెచ్చరించారు. గత ఎన్నికల్లో గొడవలకు పాల్పడిన పాత నేరస్థులు, రౌడీ షీటర్లను ఇప్పటికే బైండోవర్ చేసి,వారి కదలికల పై నిఘా పెంచినట్లు వెల్లడించారు. ఎన్నికల సమయంలో చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. గ్రామపరిధిలో శాంతి భద్రతలు కాపాడేందుకు అన్ని కోణాల్లో నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏసీపీ రవికుమార్, రూరల్ సర్కిల్ అధికారి హనోక్ తాళ్లగురిజాల ఎస్సై రామకృష్ణ పాల్గొన్నారు.

# ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా రోశయ్య సేవలు చిరస్మరణీయం





జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల,డిసెంబర్04(సూర్యరేఖ)** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా,తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల గవర్నర్ గా పనిచేసిన కొణిజేటి రోశయ్య అందించిన సేవలు చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయ భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కొణిజేటి రోశయ్య వర్ధంతి కార్యక్రమానికి జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్,జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధిశాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్,జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్,జిల్లా యువజన క్రీడ సేవల అధికారి హనుమంత్ రెడ్డి, కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్,ఇతర అధికారులతో కలిసి హాజరై రోశయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆర్థిక మంత్రిగా ఎన్నో సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టారని,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పని చేసి రాష్ట్రాన్ని వినూత్న సంస్కరణలతో అభివృద్ధి చేశారని తెలిపారు.. అనంతరం తమిళనాడు,కర్ణాటక రాష్ట్రాల గవర్నర్ గా పని చేసి విశిష్ట సేవలు అందించారని తెలిపారు. రాజకీయాలలో స్వచ్ఛమైన వ్యక్తిగా గుర్తింపు పొందారని,రోశయ్య వర్ధంతి వేడుకలను అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు.మహనీయుల ఆశయాలను సాధించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# కల్వకుంట రైతుకు రైతు రత్న ఆర్గానిక్ అవార్డు




**నిజాంపేట,డిసెంబర్04(సూర్యరేఖ)**రంగారెడ్డి జిల్లా కన్హా శాంతి వనంలో నిర్వహించిన మహా కిసాన్ మేళాలో నిజాంపేట మండలం కల్వకుంటకు చెందిన రైతు రత్నగారి మహేందర్ రెడ్డి 'రైతు రత్న ఆర్గానిక్ ఫార్మింగ్ అవార్డు'ను అందుకున్నారు.ఎమ్మెస్ రెడ్డి,చిన్నారెడ్డి,రిటైర్డ్ జేడీఏ కృపాకర్ రెడ్డిల ఆధ్వర్యంలో ఆయనకు అవార్డును అందజేశారు.ఆర్గానిక్ పంటల వల్ల ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని,ఇలాంటి ఉత్తమ రైతులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని వక్తలు తెలిపారు.

## తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కంది శ్రవణ్ కుమార్ రెడ్డి



**ఉప్పల్,డిసెంబర్04(సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివసేనరెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా గురువారం మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కంది శ్రవణ్ కుమార్ రెడ్డి అధ్వర్యంలో కలిసి ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా శ్రవణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ...నిరంతరం ప్రజాసేవలో నిమగ్నమయ్యే శివసేనారెడ్డి భగవంతుని ఆశీస్సులతో ఆయురారోగ్యాలతో వెలసిల్లాలని ఆకాంక్షించారు.అధిష్టాన వర్గం ఆశీస్సులతో పార్టీలో మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో హబ్సిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గన్నారం విజయకుమార్ డివిజన్ ప్రధాన-కార్యదర్శి దేవాదాయ ధర్మాదాయశాఖ డైరెక్టర్ ధర్మేంద్ర నాయక్(ధర్మా), డివిజన్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు గుండురాజన్న డివిజన్ కాంగ్రెస్ నాయకులు సాయికిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశివ శంకర మహామై దేవాలయంలో ఘనంగా సుదర్శన హెూమం,అమ్మవారికి విశేష పూజలు, తీర్థ ప్రసాద వితరణ



**ఉప్పల్,డిసెంబర్04(సూర్యరేఖ)** ఉప్పల్ లోని శ్రీశివ శంకర మహామాయి దేవాలయంలో మార్గశిర మాస పౌర్ణమి సందర్భంగా సుదర్శన హెూమం అమ్మవారి విశేష పూజలు,తీర్థ ప్రసాద వితరణ జరిగింది,ఈ కార్యక్రమం లో దేవాలయ సభ్యులు ఉప్పోజి బలవంత చారి రాజగోపాల చారి శ్రీనివాస్,మధు,పవన్,చోల్లేటి పురుషోత్తం శ్రీనివాస్ శ్రీధరచారి గోపి, పాలకూర్త రమేష్,శ్రీనివాస్ శర్మ,బజార్ జగనాథ్ గౌడ్ శామీర్ పేట హనుమంత్ రెడ్డి,మామిళ్ల బాలరాజ్,పాపయ్య గౌడ్,శ్రీనివాస్ రెడ్డి,పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,ప్రవీణ్ రెడ్డి,పడకంటి నర్సింహాచారి మహేష్ జగన్ బిక్ష పతి,రామ్ ప్రకాష్,గోపిచారి,పసుపు నేటి రమేష్, రాజు సందీప్ మహేష్ కుమార్,భవాని శంకర్,లక్ష్మణ్,సంతోష్ కుమార్, బంటి, శ్రీను శ్రీనివాస్ గౌడ్,గణేష్ గౌడ్,యదిగౌడ్,వెంకటేష్,తదితర, భక్తులు పాల్గొన్నారు.

## జలమండలి మేనేజర్ తో నాచారం కార్పొరేటర్ శాంతిసాయిజన్ శేఖర్ సమీక్ష సమావేశం..



**ఉప్పల్,డిసెంబర్04(సూర్యరేఖ)**నాచారం డివిజన్లోని భూగర్భ డ్రైనేజీ, మంచినీటి సరఫరాకు సంబంధించి జలమండలి మేనేజర్ సిరాజ్ తో గురువారం నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.డివిజన్ లో ఇప్పటివరకు భూగర్భ డ్రైనేజీ సమస్యలు అన్నీ కూడా పరిష్కారం చేయడం జరిగిందని తెలిపారు. మరికొన్ని పనులు టెండర్ దశలో ఉన్నాయని,టెండర్ దశలో ఉన్న వాటిని వీలైనంత త్వరగా టెండర్ పూర్తిచేసి పనులు ప్రారంభమయ్యేలా చూడాలని సూచించారు.అలాగే మరో రూ.40లక్షల కొత్త ప్రతిపాదనలను తయారు చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి నాయకులు సాయిజన్ శేఖర్,సీవరేజ్ సూపర్వైజర్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## మంచితనానికి ఇదొక నిదర్శనం సర్పంచ్ అభ్యర్థికి విత్ డ్రా..




**నిజాంపేట,డిసెంబర్04(సూర్యరేఖ)**మండల పరిధిలోని చల్మెడ గ్రామానికి చెందిన బొమ్మెన మల్లేశం,ఆకుల మహేందర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా బరిలో ఉన్నారు.ఈ నేపథ్యంలో బొమ్మెన మల్లేశంకు సర్పంచ్ అభ్యర్థిగా అవకాశం కల్పించాలని మహేందర్ ను కోరగా వెంటనే ఆయన స్పందించి సర్పంచ్ అభ్యర్థిగా విత్ డ్రా చేసుకున్నారు. గ్రామంలో అందరి తో కలిసిమెలిసి ఉంటూ ప్రజల ఆదరణ పొందుతున్న మల్లేశంకు అండగా ఉంటామని అతని మంచితనమే గెలుపునకు నాంది అన్నారు. స్నేహాని కన్నా మిన్న అనే పదానికి ఇదొక నిదర్శనం అని తెలిపారు.

## పంట రక్షణకు నిలిచిన బిఆర్ఎస్ జెండా..




**నిజాంపేట,డిసెంబర్04(సూర్యరేఖ)**మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో ఓ రైతు వినూత్న ఆలోచనతో తన వరి పంట పొలానికి రక్షణగా బీఆర్ఎస్ పార్టీ జెండాలను పెట్టడం జరిగింది.ఈ యాసంగి సీజన్ కు సంబంధించి రైతు వరి తుకం మడులలో పిట్టలు రాకుండా వాటికి రక్షణగా గులాబీ జెండాలు పాతడంతో నస్కల్ నుండి నందగోకుల్ వెళ్లే ప్రయాణికులు వాహనదారులు వరి మడులపై దృష్టి పెట్టడం జరిగింది.ఈ ఆలోచన చేసిన రైతును పలువురు అభినందించారు.

# నామినేషన్ ప్రక్రియ సమర్ధవంతంగా చేపట్టాలి







**జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల,డిసెంబర్ 04(సూర్యరేఖ)** రాష్ట్రంలో 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో 3వ విడత నామినేషన్ ప్రక్రియ సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.గురువారం జిల్లాలోని భీమారం మండలంలో భీమారం, పోలంపల్లి ఆరేపల్లి గ్రామాలకు భీమారం గ్రామపంచాయతీ బూర్గుపల్లి,నర్సింగాపూర్ (బి) గ్రామాలకు బూర్గుపల్లి గ్రామపంచాయతీ దాంపూర్, ధర్మారం కాజిపల్లి గ్రామాలకు కాజిపల్లి గ్రామపంచాయతీల లో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను మండల పరిషత్ అభివృద్ధి అధికారి మధుసూదన్,సి.ఐ.నవీన్ లతో కలిసి సందర్శించి నామినేషన్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ మాట్లాడుతూ...నామినేషన్ ప్రక్రియలో అభ్యర్థులు సమర్పించిన పత్రాలను ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి క్షుణ్ణంగా పరిశీలించాలని, నిర్ణీత గడువు దాటిన తర్వాత వచ్చే నామినేషన్లను తీసుకోకూడదని,రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని తెలిపారు.నామినేషన్లు పరిశీలించి అర్హులు,అనర్హుల జాబితాలో పూర్తి వివరాలతో రూపొందించాలని,ప్రతి అభ్యర్థి తప్పనిసరిగా నూతన బ్యాంకు ఖాతా వివరాలు సమర్పించాలని తెలిపారు.ఎన్నికల గుర్తుల కేటాయింపులు జాగ్రత్త వహించాలని,ఎన్నికల నిర్వహణకు అవసరమైన సిబ్బందిని నియమించుకోవాలని,హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని తెలిపారు.ఎన్నికల ప్రక్రియ నిర్వహణకు అవసరమైన సామాగ్రి జిల్లాలో అందుబాటులో ఉందని,అవసరం మేరకు వినియోగించుకోవాలని తెలిపారు.నామినేషన్ ప్రక్రియ నుండి ఎన్నికల ఫలితాలు ప్రకటించే వరకు ఎన్నికల నోటిఫికేషన్ నామినేషన్ నామినేషన్ల పరిశీలన,పోటీలో ఉండే అభ్యర్థుల తుది జాబితా, పోస్టల్ బ్యాలెట్ పంపిణీ,ఫోటో ఓటర్ స్లిప్పుల పంపిణీ,మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్,పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లు,ఓటింగ్ నిర్వహణ ప్రక్రియ ఫలితాలు వంటి ప్రతి అంశంపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. విధులు కేటాయించబడిన అధికారులు ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించాలని ఎన్నికల ప్రవర్తన నియమావళి ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో కొనసాగుతున్న అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని తెలిపారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యత పరిశీలించి ఆహారం తయారీ సమయంలో తాజా కూరగాయలు నాణ్యమైన నిత్యావసర సరుకులను వినియోగించడంతో పాటు సిబ్బంది పరిశుభ్రత నిబంధనలను పాటించాలని,విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## హరిహర క్షేత్రం శ్రీచిలుకేశ్వర ఆంజనేయస్వామి గాయత్రి మాత దేవాలయ పునర్నిర్మాణ కరపత్రం, ఆలయ నమూనా స్టిక్కర్ ఆవిష్కరణ





**ఆవిష్కరించిన రిటైర్డ్ సహాయ కమిషనర్ కృష్ణ ప్రసాద్,ఆలయ కమిటీ కమిటీ ప్రతినిధులు**

**ఉప్పల్,డిసెంబర్04(సూర్యరేఖ)** హరిహర క్షేత్రం శ్రీచిలుకశ్వేర అంజనేయు స్వామి గాయత్రి మాత దేవాలయం పునర్ నిర్మాణం కరపత్రం ఆలయ నమునా స్టికర్,ను గ్రేటర్ జిహెచ్ఎంసి సహాయ కమిషనర్ రిటైర్డ్ కృష్ణ ప్రసాద్ గురువారం ఆలయ కమిటీ ప్రతినిధులతో కలిసి గురువారం ఆవిష్కరించారు.కళ్యాణ్ పురి వాస్తవ్యులైన కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ... చిల్కానగర్ లో చాలా విశాలమైన అతి పెద్ద శివాలయం,ఐదు ఉపఆలయంను హరిహర క్షేత్రం శివాలయం కమీటీ సభ్యులు పున్నరునిర్మాణం చేస్తున్నారని ఆలయకమిటీ సభ్యులకు చిల్కానగర్ గ్రామ ప్రజలకు అభినందనలు తెలిపారు.అందరూ ఈ దైవకార్యంలో దాతలు ముందుకు వచ్చి పెద్ద ఎత్తున విరాళాలు అందించి ఆ దేవదేవుడు పరమేశ్వరుని కృపకు పాత్రులు కావాలని కోరారు. తనవంతు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు.ఈ సందర్భంగా ఆలయకమిటీ అధ్యక్షులు దాసరి కృష్ణ,ప్రధాన కార్యదర్శి గోనె శ్రీకాంత్,లు మాట్లాడుతూ...ఆలయ నిర్మాణ పనులు త్వరలో రాతి కట్టడంతో ప్రారంభం కానున్నాయని ఇప్పటికే రాతి చెక్కడం రాతి కట్టింగ్ పనులు ప్రారంభం అయ్యాయిని తెలిపారు.చిల్కానగర్ పుర ప్రముఖులు భక్తులు అందరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి దైవకార్యంలో పాలుపంచుకోవాలని తమ వంతు సహాయ సహకారాలు అందించి ఆలయ పున్నరునిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో ఆలయకమిటీ కోశాధికారి అమృత్ రావు,ఉపాకోశాధికారి ఆడెపు అంజయ్య ఉపాధ్యక్షులు రామచర్ల బాలరామ్ మాస శేఖర్,కార్యదర్శులు కొంగర రామచందర్ కావాలి నర్సింహ్మా,వ్కెద్యుల వీరారెడ్డి,గూడ శ్రీశైలం గుర్రాల మల్లేష్ ఆలయకమిటీ సభ్యులు సుబ్బారావు స్వామి,పైడిపాల గౌరయ్య,దండు అంజయ్య,వాసు స్వామి,మల్లేష్ స్వామి,తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప అనుగ్రహం మండల ప్రజలపై ఉండాలి





**మహా పడిపూజలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పద్మదేవేందర్ రెడ్డి..**

**నిజాంపేట,డిసెంబర్04(సూర్యరేఖ)** హరిహర పుత్రుడు అయ్యప్ప అనుగ్రహం నిజాంపేట మండల ప్రజలపై ఉండాలని మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మదేవేందర్ రెడ్డి అన్నారు.ఈ మేరకు నిజాంపేట మండల కేంద్రంలో గురుస్వామి రంజిత్ గౌడ్, పుట్టినరోజు సందర్భంగా గ్రామ పురహితులు వేలేటి విశ్వేశ్వర శర్మ ఆధ్వర్యంలో మహా పడిపూజ కార్యక్రమం అంగరంగ వైభవం గా చేపట్టారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మదేవేందర్ రెడ్డి హాజరయ్యారు. అయ్యప్పస్వాములు భజన సంకీర్తన మధ్య స్వామియే శరణమయ్యప్ప అంటూ అయ్యప్ప స్వామివారికి అభిషేకాలు నిర్వహించి ధూప దీప నైవేద్యాలను సమర్పించారు.అనంతరం అయ్యప్ప స్వాములు అన్నదాన ప్రసాదాన్ని స్వీకరించారు.ఈ సందర్భంగా పద్మాదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ... గ్రామంలో అయ్యప్ప స్వామి మాలాధారణ ధరించి 45 రోజులు కటోర ఉపవాస దీక్షలు చేస్తూ స్వామివారికి సేవలందించడం గొప్ప విషయమని అలాగే దాతల సహకారంతో అయ్యప్ప స్వాములు అయ్యప్ప ఆలయాన్ని నిర్మించుకోవడం శుభ పరిణయం అన్నారు.ఆ హరిహర పుత్రుడు అయ్యప్పస్వామి కృపతో మెదక్ నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని స్వామి వారిని వేడుకున్నామని తెలిపారు.ఈ కార్యక్రమం లో గురుస్వాములు యాదగౌడ్, బాలకృష్ణ,నాయిని వెంకటేశం,నవీన్ రెడ్డి,బాల్ రెడ్డి,రాజిరెడ్డి,నవీన్ గౌడ్,పట్టణ అధ్యక్షులుచల్మేటి నాగరాజు,సొసైటీ చైర్మన్ బాపురెడ్డి,కిష్టారెడ్డి,మాజీ సర్పంచ్ తిరుమల గౌడ్,కోఆప్షన్ సభ్యులు అబ్దుల్ అజీజ్, మావురం రాజు,వెల్దుర్తి శ్రీకాంత్ గౌడ్, రాములుగౌడ్, నాయిని లక్ష్మణ్,ప్రశాంత్ గౌడ్, చిన్న తిరుమల్ గౌడ్, నగేష్,ఫాజిల్ తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం కమిషనరేట్‌లో కొణిజెటి రోశయ్య వర్ధంతి వేడుకలు

**రోశయ్య రాజనీతి భావితరాలకు స్ఫూర్తి..**
**పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా**




**మంచిర్యాల,డిసెంబర్04(సూర్యరేఖ)**ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా గవర్నర్‌గా,ఆర్థిక మంత్రిగా,ప్రజాసేవకుడిగా దీర్ఘకాలం సేవలందించిన కొణిజెటి రోశయ్య వర్ధంతి సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమం సందర్భంగా రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా,పోలీసు అధికారులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ...రోశయ్య రాజకీయ ప్రస్థానం,నిస్వార్థ ప్రజాసేవ,సాదాసీదా జీవన పద్ధతి,పరిపాలనా నైపుణ్యం వంటి అంశాలను స్మరించుకున్నారు. ప్రజలకు అందించిన సేవలు నేటి తరానికి ఆదర్శప్రాయమని తెలిపారు.సమాజ సేవలో,ప్రజా సంక్షేమంలో రాజకీయ నాయకులు చూపాల్సిన నైతిక విలువలు,పారదర్శకత,వినయశీలత ఆయన వ్యక్తిత్వంలో అభివృద్ధి చెందిన కీలక లక్షణాలు అని సీపీ గుర్తు చేశారు.కొణిజేటి రోశయ్య నిరంతనం ప్రజాసేవలో నిమగ్నమయ్యారని మహనీయులు ఆశలను సాధించేందుకు ప్రతి ఒక్కరి తమవంతు బాధ్యత నిర్వర్తించాలన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్,ఏఆర్ ఏసీపీ ప్రతాప్,ఎఓ శ్రీనివాస్,వివిధ వింగ్స్ ఇన్స్పెక్టర్ లు,ఆర్ ఐలు,సీపీఓ సిబ్బంది,వివిధ విభాగాల పోలీసు సిబ్బంది పాల్గొని నివాళులు అర్పించారు.

## శ్రీఅయ్యప్ప స్వామి పడిపూజలో అనిల్ కుమార్ యాదవ్..



**నాంపల్లి,హైద్రాబాద్,డిసెంబర్04(సూర్యరేఖ)** శేరిలింగంపల్లి నియోజకవర్గంలో కొండాపూర్ డివిజన్ లో స్వామి దాసరి నరేష్ ఆధ్వర్యంలో శ్రీఅయ్యప్ప స్వామి వారి పడి పూజ గురువారం వైభవంగా నిర్వహించారు.స్వామి దాసరి నరేష్ ఆహ్వానం మేరకు ఘనంగా ఏర్పాటు చేసిన అయ్యప్ప స్వామి పూజలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అనిల్ కుమార్ యాదవ్ పాల్గొని,పూజలు నిర్వహించి,స్వామి ఆశీస్సులు పొందారు.దాసరి నరేష్ స్వామి పడి పూజను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.గణపతి,కుమారస్వామి అనంతరం అయ్యప్పస్వామి పడి పూజను వైభవంగా నిర్వహించారు18 మెట్లకు పూజ చేసి పడి వెలిగించారు.

## శివసేనారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఆకారపు అరుణ్ పటేల్



**ఉప్పల్,డిసెంబర్ 04(సూర్యరేఖ)** తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్, వనపర్తి జిల్లా అధ్యక్షులు శివసేన రెడ్డి పుట్టినరోజు సందర్భంగా గురువారం ఉప్పల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ ఘనంగా సత్కరించి కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సచిన్,శివ,నాగేష్,నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# నిజాంపేట మండలానికి సంబంధించి సర్పంచ్ అభ్యర్థులు వీరే



**నిజాంపేట,డిసెంబర్04(సూర్యరేఖ)** మండల వ్యాప్తంగా16 గ్రామ పంచాయతీలకు సంబంధించి ఎలక్షన్ అధికారులు సర్పంచ్ అభ్యర్థుల పేర్లను ఖరారు చేయడం జరిగింది. దీనిలో 16గ్రామాల సంబంధించి సర్పంచ్ అభ్యర్థుల పేర్లు ఖాసీంపూర్ తాండ గ్రామానికి సంబంధించి రామచందర్ ధరావత్ లౌడియ రామచందర్ జెడ్చెరువు తండాకు చెందినరమావత్ మంగ్య,మాలోవత్ బాబు మాలవత్ నరేష్, రమావత్ బాల్య, నందగోకుల్ కుపాతూరి భానురెడ్డి, నిజాంపేట గ్రామానికి చెందినవెల్దుర్తి శ్రీకాంత్ గౌడ్,గుడ్లరూప,చల్మేటి నరేందర్,జీడి తిరుపతిగౌడ్, పంజా మహేందర్ చల్మెడ కుసంబంధించి ఆకులమహేందర్,తుమ్మల రమేష్ తుమ్మలరమేష్, బాగొల్ల తిరుమలేష్ బొమ్మన మల్లేశం,మంగిలిపల్లి శ్రీనివాస్,బొమ్మన సుజాత మంగిలిపల్లి శ్రీనివాస్,నార్ల పూర్ కుచెందిన బత్తుల నవనీత,బత్తుల నరసవ్వ,బత్తుల లక్ష్మీ నరసవ్వ,బత్తుల స్వప్న,మిరుదొడ్డి రాజవ్వ మిరుదొడ్డి సంపతి,వెంకటాపూర్ కు చెందిన అక్కల జ్యోతి, కాసబోయిన స్వరూప కాసవిమల ముత్యాల అరుణ,ముత్యాల సరిత,నగరంకు చెందిన అంతంపల్లి సుశీల నందిగామకు చెందిన షేర్ సప్న,పాపయ్యగారి జ్యోతి,భాజా శ్యామల,ఎడ్ల రాణి,అమృత వడ్ల,గొల్ల రాజమణి,రజాక్ పల్లి వజ్ర కనకరాజు,ధర్మ సునీత నీల రేణుక,రాంపూర్ కి సంబంధించి జెల్లా లక్ష్మణ్ గౌడ్,మహమ్మద్ గౌస్ రుద్రారం ఆంజనేయులు పొన్నబోయిన ప్రవీణ్ మనుబోత్ నరేష్,షౌకత్ పల్లిమడవత్ సునీత తిప్పనగుల్లకి చెందిన ఆంబోతు దేవిక గోపరి జ్యోతి,నాయిని సత్తవ్వ,మొగుళ్ల లక్ష్మి,మంగిలి పల్లి మంజుల, కల్వకుంటకు సంబంధించిఅనుముల మోహన్ రెడ్డి,అందే కొండల్ రెడ్డి, కలొచ్చుగారి రాజిరెడ్డి,జోగిల్లి సుగుణ నేరెళ్ల శ్రీరాములు మునిగల భాస్కర్ చారి, రాజు గజం,రంగ రమేష్ రంగరాజ కిషన్ వలకాటి చంద్రశేఖర్ బచ్చురాజు పల్లికి సంబంధించి చిన్నమనైన రాజమ్మ చిన్నమైన శైలజ,బోడపట్ల దేవలక్ష్మి శివాయిపల్లి రాజేశ్వరి సుధారి భూమయ్య, బరిలో ఉన్నారు.సర్పంచ్ పీఠం కోసం గ్రామాలలో అభ్యర్థులు ప్రజల మన్నెల పొందేందుకు విస్తృతంగా ప్రచారంలో దూసుకెళ్తున్నారు.వీరులో సర్పంచి పీఠం ఎవరికి దక్కుతుందో వేచి చూడాల్సిందే...

# రూ.1కోటితో నిర్మిస్తున్న అజ్మత్ నగర్ ఇరిగేషన్ నాలాపై కల్వర్టు పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్ బన్నాల గీతప్రవీణ్

**3 నెలల్లోగా ఇరిగేషన్ నాలాపై కల్వర్టు పనులను పూర్తి చేస్తాం..**







**ఉప్పల్,డిసెంబర్04(సూర్యరేఖ)** చిల్కానగర్ డివిజన్లోని అజ్మత్ నగర్ కాలనీలో సుమారు రూ. 1కోటితో నిర్మిస్తున్న ఇరిగేషన్ నాలాపై కల్వర్టు పనులను గురువారం చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్,జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ పర్యవేక్షించారు.అస్మత్ నగర్ నుండి నార్త్ కల్యాణపురి,మల్లికార్జున్ నగర్ మీదుగా చిల్కానగర్ కి వెళ్లే ప్రధాన రహదారి కావడంతో అధికారులకి పనులు జరిగే సమయాన తప్పనిసరి గా పర్యవేక్షణ ఉండాలని,ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలవకుండా అన్ని జాగ్రత్తలు చేపట్టాలని,కచ్చితంగా సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని ప్రత్యామ్నాయ మార్గాలను కూడా ప్రజలకు చూపించే బాధ్యత తీసుకోవాలని ఆదేశించడం జరిగింది.కార్పొరేటర్ గీతా ప్రవీణ్ కల్వర్టు పనులు పూర్తయ్యేంత వరకు ప్రత్యామ్నాయ మార్గాలు ఎంచుకోవాలని,ప్రజల సహకారంతోనే పనులు త్వరతగతిన పూర్తిఅయ్యే అవకాశం ఉంటుందని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఏ.ఈ.రాధిక,బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు ఎద్దుల కొండల్రెడ్డి కోకొండ జగన్ శ్యామ్,కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు అతిశేష రాథోడ్,సభ్యులు ప్రొఫెసర్ లాలయ్య, సునీల్, గోపాల్ రావు,తదితరులు పాల్గొన్నారు.

# శ్రీగురు దత్తాత్రేయ సన్నిధిలో చిన్నబత్ని ముఖేష్ మిత్ర బృందం





**నాంపల్లి,హైద్రాబాద్,డిసెంబర్04(సూర్యరేఖ)** శ్రీగురు దత్తాత్రేయస్వామి జయంతి సందర్భంగా కర్ణాటకరాష్ట్రము గుల్బర్గా జిల్లాలోని ఈ క్షేత్రంలో దత్తాత్రేయ స్వామి తన రెండో అవతారమైన నరసింహ సరస్వతిగా కొలువై ఉన్ శ్రీగురు దత్తాత్రేయ స్వామిని భారతియ జనతా పార్టీ సినీయర్ నాయకులు,ప్రముఖ సంఘ సేవకులు చిన్నబత్ని ముఖేష్ మిత్ర బృందంతో దర్శించుకొని ఆశీస్సులు తీసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా చిన్నబత్ని ముఖేష్ చరవాణిలో సంభాషిస్తూ..దత్త క్షేత్రం విశేషాలు తెలుపుతూ..నాగ,కుజ,ఇతర గ్రహ దోషాలున్నవారు మానసిక సమస్యలతో బాధపడేవారు ఒక్కసారి ఈ ఆలయాన్ని దర్శించుకుంటే శుభ ఫలితాలు ఉంటాయని పేర్కొన్నారు.సాధారణంగా మనం ఏదైనా పుణ్య క్షేత్రానికి వెళ్లినప్పుడు భగవంతుడిని దర్శించుకుని ప్రసాదం కొనుక్కుని వచ్చేస్తాం లేదా అక్కడ పెట్టే అన్న ప్రసాదాన్ని స్వీకరిస్తాం కానీ కర్ణాటకలోని శ్రీ క్షేత్ర దత్తాత్రేయ ఆలయంలో నదీ స్నానం దేవతామూర్తుల దర్శనం అన్నీ ఓ పద్ధతి ప్రకారం చేయాల్సి ఉంటుందని వివరించారు. గాణగాపూర్ దర్శనం సకలపాప హరణం అని,దత్తాత్రేయుడి అవతారమైన నరసింహ సరస్వతి కొలువుదీరిన గాణగాపూర్ ఆలయ దర్శనం సర్వపాప హరణకు ప్రసిద్ధి అన్నారు. బ్రహ్మ,విష్ణు,మహేశ్వర స్వరూపంగా భూత, భవిష్యత్,వర్తమాన కాలాలకు ప్రతిరూపంగానూ దత్తాత్రేయుడిని భావిస్తారాని,ఆ దత్తాత్రేయుడు కొలువుదీరిన ఆలయమే గాణగాపూర్ శ్రీక్షేత్ర దత్తాత్రేయ సన్నిధానం అన్నారు.స్వామి సన్నిధిలో అంబేద్కర్,శ్రీ వర్ధన్ అజయ్,అనిల్,ఆర్యన్ తదితరులు స్వామిని దర్శించుకున్నారు.

## బీజేపీ శ్రేణులు భారీగా తరలిరండి.. మహాధర్నాను జయప్రదం చేద్దాం



**నాంపల్లి,హైద్రాబాద్,డిసెంబర్04(సూర్యరేఖ)** కాంగ్రెస్ మోసపూరిత పాలనకు వ్యతిరేకంగా,రెండేళ్లుగా అమలుకాని హామీల సాధన ధ్యేయంగా భారతీయ జనతా పార్టీ సమరశంఖం పూరించిన్నదాని భారతీయ జనతా పార్టీ కార్వాన్ డివిజన్ మాజీ అధ్యక్షులు,సంఘ సేవకులు దోర్తుల శ్రీనివాస్ తెలిపారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో దోర్తుల శ్రీనివాస్ మాట్లాడుతూ... ప్రజలను వంచిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వంచడాని కి,ప్రజల పక్షాన నిలబడేందుకు ఇందిరా పార్క్ వేదికగా డిసెంబర్7ఆదివారం ఉదయం9 గంటలకు భారతీయ జనతా పార్టీ నిర్వహిస్తున్న మహాధర్నా కార్యక్రమానికి పార్టీ,పార్టీ అనుబంధ సంఘాల నాయకులూ,కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని దోర్తుల శ్రీనివాస్ పిలుపునిచ్చారు

## జలమండలి మీటర్ రీడర్స్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ ని ఐఎఫ్ఎంఐఎస్ పోర్టల్ లో చేర్చాలి..

**తెలంగాణ జేఏసీ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ ప్రతినిధుల విజ్ఞప్తి..**



**హైదరాబాద్,డిసెంబర్04(సూర్యరేఖ)**ఔట్సోర్సింగ్ ఉద్యోగుల పేరిట వేలకోట్ల అవినీతి జరుగుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు సంబంధించి ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఐఎఫ్ఎంఐఎస్ పోర్టల్ లో జలమండలి ఔట్సోర్సింగ్ ఉద్యోగులను చేర్చాలని కోరుతూ తెలంగాణ జేఏసీ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ ప్రతినిధులు గురువారం ప్రజాదర్బార్ లో ఫిర్యాదు చేశారు.జలమండలిలో పని చేస్తున్న మీటర్ రీడర్స్ ని కూడా చేర్చాలని నవంబర్ 6వ తేదీన తెలంగాణ రాష్ట్ర ఔట్సోర్సింగ్ జేఏసీ పక్షాన విన్నపించడం జరిగిందని స్పందన రాకపోవడంతో ప్రజల కోసం ఏర్పడిన ప్రజా దర్బార్ లో చిన్నారెడ్డికి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.మీటర్ రీడర్ల గురించి కాలయాపన చేస్తున్నారని ప్రో కోదండరాం సార్ గత నెల నవంబర్ 21వ తేదీన జలమండలి ఎండీ అశోక్ రెడ్డికి వెంటనే మీటర్ రీడర్స్ ని ఐఎఫ్ఎంఐఎస్ పోర్టల్ చేర్చాలని చెప్పారని,వెంటనే డేటాను సేకరిస్తున్నామని తెలిపారు.అధికారులు సేకరించడం లేదని ఫిర్యాదులో పేర్కొన్నారు.3నెలల నుండి జీతాలు లేవని అడిగితే దానికి సమాధానం సరిగ్గా ఇవ్వడం లేదని గురువారం రెవిన్యూ సీజీఎం కిరణ్ కుమార్ కి సాఫ్ట్ కాపీ,హార్డ్ కాపీ స్పైరల్ బైండింగ్ రూపంలో ఇవ్వడం జరిగింది. ఇప్పుడైనా తొందరగా స్పందించి మా మీటర్ రీడర్స్ ని వెంటనే ఐఎఫ్ఎంఐఎస్ పోర్టల్ లో నమోదు చేయాలని కోరారు.

## వేదిక్ మాథ్స్ పోస్టర్-వర్క్‌బుక్స్ ఆవిష్కరించిన కలెక్టర్.



**నారాయణపేటజిల్లా ప్రతినిధి,డిసెంబర్04 (సూర్యరేఖ)** నారాయణపేట జిల్లాలో జరుగుతున్న “చదువుల పండుగ”కార్యక్రమం కింద,విద్యార్థుల గణాంక సామర్థ్యాలను పెంపొందించే లక్ష్యంతో అమలు చేస్తున్న వేద గణితం/సూపర్ మాథ్స్ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్–వర్క్‌బుక్స్ ను గురువారం జిల్లా కలెక్టరేట్ లోని తనఛాంబర్ లో జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ...“వేదిక్ మాథ్స్ కార్యక్రమాన్ని మరింత సమగ్రంగా,ఫలితాల దిశగా అమలు చేయాలి.ఇందుకు పాఠశాలల ఉపాధ్యాయులు చురుకైన భాగస్వామ్యం చూపించి, విద్యార్థులను నిరంతరం ప్రోత్సహించాలని”ఆమె సూచించారు.కాగా ఈ ప్రోగ్రా మ్ ద్వారా జిల్లాలోని ఎంపిక చేసిన 10 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో 4,407 మంది విద్యార్థులకు వేగవంతమైన గణన,లాజికల్ థింకింగ్,ప్రాథమిక గణిత నైపుణ్యాలపటి ష్ఠత పై 90 రోజుల పాటు ప్రత్యేక శిక్షణ అందించ బడుతుందని వేదిక్ మాథ్స్ ఆధారంగా రూపొందించిన ఈ పాఠ్యాంశం విద్యార్థుల్లో గణితం పట్ల ఆసక్తి పెంపొందించడంతో పాటు పోటీ పరీక్షల పట్ల అవగాహన కల్పించడం జరుగుతుంది.జిల్లాలో ఎంపిక చేసిన కోస్గి,మద్దూరు, గుండుమల్, కొత్తపల్లె మండలాల్లో ఈ కార్యక్రమం అమలుచేయబడుతుందనీ,వేద గణితం ద్వారా త్వరితగ ణన నైపుణ్యాల పెంపు,ప్రతి పాఠశాలలో ప్రత్యేక శిక్షణ తరగతులు,లెక్కలపై భయాన్ని తొలగించి విశ్వా సం పెంచడం ప్రాథమిక గణిత మూల భూతాలను సులభ పద్ధతులతో నేర్పడం విద్యార్థుల్లో విశ్లేషణాత్మక ఆలోచన,సమస్య పరిష్కార సామ ర్థ్యాలఅభివృద్ధి, “చదువులపండుగ”లో భాగంగా ప్రారంభమైన ఈ వేదిక్ మాథ్స్ ప్రోగ్రాం నారాయణపేట విద్యార్థుల్లో లెక్కల వేగం,ఖచ్చితత్వం ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే దిశ గా కీలక పాత్ర పోషించనుందని ఏఎంఒ విద్యాసాగర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్,ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్,సరోజినీ స్మార్ట్ లర్నింగ్ ప్రతినిధులు మురహరి దోసల,నిహారిక పాల్గొన్నారు.

## నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను పరిశీలించిన అబ్జర్వర్.



**నారాయణపేటజిల్లా ప్రతినిధి, డిసెంబర్04 (సూర్యరేఖ)** జిల్లాలో మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికలు జరిగే మక్తల్ నియోజకవర్గంలోని గుడే బల్లూరు నామినేషన్ స్వీకరణ కేంద్రాన్నీ గురువారం జిల్లా సాధారణ ఎన్నికల పరిశీలకురాలు సీతాలక్ష్మి పరిశీలించారు.నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని,పొరపాట్లకు అవకాశం ఇవ్వొద్దని ఆమె సూచించారు.ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు.ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసు కోవాలని,మొదటి అంకమైన నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా చేపట్టాలని అన్నారు. నామినేషన్ కేంద్రాలలో అందుబాటులో ఉన్న సదుపాయాలను ఆమె పరిశీలించారు.

# పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పని చేయాలి

## గెలుపే ఖాయమైనప్పటికీ ప్రతిపక్షాలను ఎందుకు ఓడించాలో వివరించాలి..
## ఇంటింటికి తిరిగి పార్టీ గెలుపుకు శ్రమించాలి..
## ముఖ్య నాయకుల సమావేశంలో ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్

**రాజేంద్రనగర్,డిసెంబర్03(సూర్యరేఖ)** రాజేంద్ర నగర్ నియోజకవర్గం పరిధిలో జరగబోయే పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమాలను ప్రజలకు వివరించి పార్టీని గెలిపించేందుకు ప్రతి నాయకుడు,కార్యకర్త కృషి చేయాలని రాజేంద్ర నగర్ నియోజకవర్గం శాసనసభ్యులు ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ అన్నారు.గురువారం శంషాబాద్ లో పార్టీ ముఖ్య నాయకుల సమావేశాన్ని నిర్వహించారు.రాబోయే సర్పంచ్ ఎన్నికల్లో పార్టీ తరపున అనుసరించాల్సిన వ్యూహాలు,పార్టీ నాయకులు కార్యకర్తలు చేపట్టాల్సిన కృషిపై చర్చించారు.ఈ మేరకు పార్టీ నాయకులకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. నియోజకవర్గంలో ప్రజలకు సంక్షేమ పథకాలను చేరువ చేయడం జరిగిందన్నారు. ప్రత్యర్థుల వ్యూహాలకు ప్రతివ్యూహాలు సిద్ధం చేయాలని,పార్టీ గెలుపు కోసం ప్రతి నాయకుడు కార్యకర్త శ్రమించాలని పిలుపునిచ్చారు. ఎన్నికలలో ప్రతిపక్షాలను మట్టికరిపించాలని




అన్నారు.గ్రామ స్థాయిలో పోషించాల్సిన పాత్ర స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు.ప్రభుత్వ హయాం లో అమలు చేసిన,చేస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలన్నారు.ఓటర్లను కలుసుకోవడం,ప్రతి ఒక్క నాయకుడు,కార్యకర్త ప్రతి ఇంటిని సందర్శించాలని,కాంగ్రెస్ పాలన విషయాలను ప్రజలకు వివరించాలన్నారు.ప్రతిపక్షాల మోసపూరిత మాటలను తిప్పికొట్టాలని అన్నారు. ప్రజలు కాంగ్రెస్ పాలనపై సంతృప్తిగా ఉన్నారని ప్రతిపక్షాలను ఎందుకు ఓడించాలో వివరిస్తే సరిపోతుందని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విధి నిర్వహణలో మరణించిన సెక్యూరిటీ గార్డు కుటుంబానికి అండగా నిలిచిన ఏఐటీయూసీ







రంగారెడ్డి జిల్లా ఏఐటీయూసీ కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి

**రాజేంద్రనగర్,డిసెంబర్04(సూర్యరేఖ)** విధి నిర్వాహణలో మరణించిన సెక్యురిటీ గార్డు కుటుంబానికి న్యాయం చేయాలని రంగారెడ్డి జిల్లా ఏఐటీయూసీ కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి డిమాండ్ చేశారు.రంగారెడ్డి జిల్లా ఏఐటీయూసీ కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి కార్మిక కుటుంబానికి న్యాయం చేయాలనే ఉద్దేశ్యంతో రూ.3.20 లక్షలను ఇప్పించారు.బీహార్ రాష్ట్రందవాయి రోతోస్ కు చెందిన శివధాని యాదవ్(50)బతుకుదెరువు కోసం నగర శివారు కాటేదాన్ పారిశ్రామిక ప్రాంతంలో వెంకటేశ్వర కాలనీలో దిలీప్ కుమార్ అనే సెక్యూరిటీ ఏజెన్సీ ద్వారా సత్యదుర్గా కంపెనీలో సెక్యూరిటీ గార్డుగా విధులు నిర్వహిస్తున్నాడు.విధులు నిర్వహిస్తున్న క్రమంలో శివధాని యాదవ్ మృతి చెందాడు. కంపెనీలో కార్మికుడు మరణించాడని సమాచారం తెలుసుకున్న రంగారెడ్డి జిల్లా ఏఐటీయూసీ కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి కంపెనీ దగ్గరికి వెళ్లి తోటి కార్మికులతో మాట్లాడి మరణించిన కార్మికునికి భార్య,ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారని తెలుసుకున్నారు.కంపెనీ యజమాని ఎంవి కొండారెడ్డితో మాట్లాడి మరణించిన కార్మికుని కుటుంబానికి ఆర్థిక సాయం చేయాలని రూ. 3.20 లక్షలను ఇప్పించారు.సెక్యూరిటీ ఏజెన్సీ అయినా దిలీప్ కుమార్ నీవు బీహార్ లోని వారి సొంత గ్రామానికి డెడ్ బాడీని తీసుకుపోయే ఖర్చంత భరించాలని చెప్పారు.కాటేదాన్ లో అను మతి లేని పరిశ్రమలలో యజమానులు తగిన జా గ్రత్తలు తీసుకోవాలని జైపాల్ రెడ్డి సూచించారు.

# ఒక్క అవకాశం ఇవ్వండి.. అభివృద్ధి చేసి చూపిస్తా..

మల్యాల గ్రామ సర్పంచ్ అభ్యర్థి కడారి వీరస్వామి

**పెద్దపల్లి,డిసెంబర్ 04(సూర్యరేఖ)** ప్రజల మనస్సుల్లో చోటు సంపాదించుకున్న మల్యాల గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి కడారి వీరస్వామి కాల్వ శ్రీరాంపూర్ మండలం మల్యాల గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఓటుహక్కు ద్వారా సర్పంచ్ గా ఒక్క అవకాశం ఇచ్చి గెలిపిస్తే గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు. గురువారం ఆయన తన అనుచరులతో కలిసి గ్రామంలోనీ ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఉంగరం గుర్తుకు ఓటువేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. గత నలబై ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్నానని,పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణరావు,ఎమ్మెల్సీ భాను ప్రసాద్, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ సహయ సహకారాలతో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలతో పాటు గ్రామానికి అధిక నిధులు తీసుకు వచ్చి గ్రామన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని అభ్యర్థి కడారీ వీరస్వామి పేర్కొన్నారు. ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ గ్రామ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని



ఆయన హామీ ఇచ్చారు. రోడ్లు, డ్రైయినేజీల నిర్మాణం తాగునీటి సౌలత్లను పెంచేందుకు ప్రాధాన్యత ఇస్తానని,గ్రామంలో గ్రాంథాలయం ఏర్పాటుకు కృషిచేస్తానని చెప్పారు. మెరుగైన వైద్య సదుపాయాలను అందుబాటులోకి తీసుకవస్తానని పేర్కొన్నారు.మీ ఆదరణ మరువలేనిదని,తనకు గ్రామపంచాయతీ సర్పంచ్ గా ఒక్క అవకాశం కల్పిస్తే పంచాయతీని ఆదర్శవంతంగా తీర్చుదిద్దుతానని హామీ ఇచ్చారు. మల్యాల ప్రజలు తనను ఆదరించి, ఆశీర్వదించి ఉంగరం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కడారి వీరస్వామి ప్రచారంలో కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## నశాముక్త భారత్ అభియాన్ ర్యాలీ జండా ఊపి ప్రారంభించిన కలెక్టర్ సిక్తాపట్నాయక్.




**నారాయణపేట జిల్లాప్రతినిధి,డిసెంబర్04 (సూర్యరేఖ)** ప్రజా పిత బ్రహ్మకుమారీస్ ఈశ్వరియ విశ్వవిద్యాలయం మెడికల్ వింగ్ విభాగం తరపున నశాముక్త భారత్ అభియాన్ ర్యాలీని కలెక్టరేట్ ఆవరణలో గురువారం నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ జెండా ఊపి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ తో పాటు బ్రహ్మకుమారి టీచర్ అక్కయ్యలు బికే మంజుల,జయ,బీకే అన్నయ్యలు రిటైర్డ్ జిల్లా రవాణా అధికారి ఎల్.వీరస్వామి పాల్గొన్నారు.ర్యాలీని ప్రారంభించి కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రస్తుత సమాజానికి ఇలాంటి కార్యక్రమాలు చాలా అవసరం అని బ్రహ్మకుమారి సంస్థను అభినందించారు.కాగా 21 సెంచరీని అడిక్షన్ ఫ్రీభారత్గా చేయడమే లక్ష్యంగా భారత ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నాయని,భారత ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ సోషల్ జస్టిస్ వారు బ్రహ్మకుమారి సంస్థతో ఎంఓయు మెమొరండం ఆఫ్ అండర్ స్టాండింగ్ కుదుర్చుకున్నారు.2023నుంచి దేశవ్యాప్తంగా ఇలాంటి మంచి కార్యక్రమాలు ఈ సంస్థ ఆధ్వర్యంలో కొనసాగుతున్నాయని,అందులో భాగంగానే నారాయణపేట జిల్లాలో గురువారం ఈ మంచి కార్యక్రమాన్ని కలెక్టర్ చేతుల మీదుగా ప్రారంభించుకోవడం జరిగిందని ఆ సంస్థ సభ్యులు తెలిపారు.అడిక్షన్ అంటే నశ డ్రగ్స్ మాత్రమే కాదు టెక్నాలజీని దుర్వినియోగం చేస్తూ ఇందులో 90 శాతం యువత (15 -25 ) సంవత్సరాల వారు ఉన్నారనీ,దానికి ముఖ్యకారణం పని ఒత్తిడి-ఒత్తిడి నుండి ముక్తికావాలి అంటే బ్రహ్మకుమారి రాజయోగ మెడిటేషన్ మంచి క్రమశిక్షణతో కూడిన జీవనశైలి అవసరం అన్నారు.టొబాకో ధూమపానం వ్యసనం వల్ల మన దేశంలో రోజుకు 2500 నుండి 3000 మంది మరణిస్తున్నారని డ్రగ్ ఫ్రీసొసైటీ లక్ష్యంగా ఈరోజు నారాయణపేటలోని వివిధ కాలేజీలు, పాఠశాలల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు.

## రోశయ్య సేవలు చిరస్మరణీయం..



**నారాయణపేటజిల్లా ప్రతినిధి,డిసెంబర్04 (సూర్యరేఖ)** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా,తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల గవర్నర్ గా పనిచేసిన కొణిజేటి రోశయ్య అందించిన సేవలు చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ సిక్తాపట్నా యక్ అన్నారు.గురువారం జిల్లా కలెక్టరేట్ లోని ప్రజావాణిహాల్ లో ఏర్పాటు చేసిన కొణిజేటి రోశయ్య వర్ధంతి కార్యక్రమానికి హాజరైరోశయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివా ళులర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆర్థిక మంత్రిగా ఎన్నో సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టారని,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పనిచేసి రాష్ట్రాన్ని వినూత్న సంస్కరణలతో అభివృద్ధి చేశారని తెలిపారు.అనంతరం తమిళనాడు,కర్ణాటకరాష్ట్రాల గవర్నర్ గా పని చేసి విశిష్ట సేవలు అందించారని తెలిపారు.రాజకీయాలలో స్వచ్ఛమైన వ్యక్తిగా గుర్తింపు పొందారని,రోశయ్య వర్ధంతి వేడుకలను అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు.మహనీయుల ఆశయాలను సాధించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్,ట్రైని కలెక్టర్ ప్రణయ్ కుమార్,కలెక్టరేట్ ఏ.వో.శ్రీధర్, డిపి ఆర్ఓ రషీద్,కలెక్టరేట్ లోని వివిధ విభాగాల అధికారులు సిబ్బంది,సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ సెంటర్లు, ఎస్ఎస్టీ, చెక్ పోస్ట్ ఆకస్మిక తనిఖీ చేసిన సబ్ కలెక్టర్

**ఖమ్మం,డిసెంబర్04 (సూర్య రేఖ)** కల్లూరు మండల పరిధిలోని చెన్నూరు నామినేషన్ సెంటర్లలో సబ్ కలెక్టర్, హెల్ప్ డెస్క్ పరిశీలించి రిజిస్టర్ ధృవీకరించారు. హెల్ప్ డెస్క్ ద్వారా పోటీ చేయు అభ్యర్థులకు సహాయ సహకారాలు అందించాలని వారికి అన్ని సదుపాయాలు



కల్పించాలని తెలియజేశారు. మార్గమధ్యంలో కల్లూరు సుగర్ ఫ్యాక్టరీ సమీపంలో గల(ఎస్ఎస్టీ) వాహన తనిఖీ కేంద్రమును,పరిశీలించి ఎంతటి వారైనా సరే వాహనంను నిలుపుదల చేసి పూర్తిగా పరిశీలించాలని వారికి సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి విజేత (ఎన్నికల పర్యవేక్షణ పరిశీలన) అధికారి మండల పరిషత్ అభివృద్ధి అధికారి చంద్రశేఖర్ కార్యదర్శులు పాల్గొన్నారు.

# భారత వరి పరిశోధన సంస్థలో రైతుల గురించి స్టాల్ ఏర్పాటు





## పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే జీ.చిన్నారెడ్డి

**రాజేంద్రనగర్,డిసెంబర్04(సూర్యరేఖ)** భారతీయ వరి పరిశోధన సంస్థ ఆధ్వర్యంలో మహాకిసాన్ మేళా సందర్భంగా రైతుల గురించి స్టాల్ ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి భారీ సంఖ్యలో రైతులు స్టాల్ ను సందర్శించి వివిధ వరి వంగడాల గురించి,మట్టిపరీక్ష గురించి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయంలో ఎంతో అనుభవం ఉన్న మాజీ ఎమ్మెల్యే జీ.చిన్నారెడ్డి స్టాల్ ను సందర్శించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి జీ.చిన్నారెడ్డి మాట్లాడుతూ...ప్రతికూల పరిస్థితులు తట్టుకుని అధిక దిగుబడులు ఇచ్చే పంటల వైపు రైతులను వెళ్లే విధంగా ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు.ఆదాయాలు పెంచే క్రమంలో కొత్త వంగడాలను శాస్త్రవేత్తలు రూపకల్పన చేయడం జరుగుతుందని వివరించారు.బలవర్ధకమైన పోర్టిఫైడ్ రైస్‌ను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ పథకాల కింద అందుబాటులోకి తీసుకురానున్నాయని వెల్లడించారు. ప్రజల ఆరోగ్యం మెరుగుపరిచే విధంగా శాస్త్రవేత్తలను







వరి రకాలను రూపకల్పన చేశారు.ప్రతికూల పరిస్థితులు తట్టుకుని అధిక దిగుబడులు ఇచ్చే పంటల వైపు రైతులను తీసుకెళ్తోంది.వారి ఆదాయాలు పెంచే క్రమంలో కొత్త వంగడాలను రూపకల్పన చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఐఐఆర్ఆర్ శాస్త్రవేత్త డాక్టర్ కల్యాణి కులకర్ణి,డాక్టర్ సతీష్ చౌహాన్,డాక్టర్ జేసుదాస్,డాక్టర్ పాపరావు,డాక్టర్ బ్రజేంద్ర డాక్టర్ జాగృతి రోయిత్,డాక్టర్ ఫయాజ్ లు పాల్గొన్నారు.

# దిగ్విజయంగా కొనసాగుతున్న టీఎన్జీవో సభ్యత్వ నమోదు

**మంచిర్యాల టౌన్,డిసెంబర్04(సూర్యరేఖ)** మంచిర్యాల జిల్లాలో టీఎన్జీవో సభ్యత్వ నమోదు దిగ్విజయంగా కొనసాగుతోంది.మంచిర్యాల జిల్లా గవర్నమెంట్ ఐటీఐ,ప్రభుత్వ నర్సింగ్ కళాశాల, రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో టీఎన్జీవో జిల్లా యూనిట్ అధ్యక్షులు నాగుల గోపాల్ ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా టీఎన్జీవో,జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి విచ్చేయగా విశిష్ట అతిథులుగా టీఎన్జీవో మంచిర్యాల జిల్లా కార్యదర్శి భూముల రామ్మోహన్,కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య,అసోసియేట్ అధ్యక్షులు శ్రీపతి బాపురావు, కోశాధికారి ఏ.సతీష్ కుమార్ ఆధ్వర్యంలో ఐటీఐ డిపార్ట్మెంట్ల నుంచి మొత్తం 102 నాన్ గెజిటెడ్ ఉద్యోగులు టీఎన్జీవో సభ్యత్వం తీసుకున్నారు.టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి మాట్లాడుతూ...మంచిర్యాల జిల్లాలోని అన్ని యూనిట్ల అధ్యక్ష కార్యదర్శులు నిరంతరాయంగా కష్టపడి,అన్ని శాఖల ఉద్యోగులు




డిసెంబర్ 10లోపు సభ్యత్వం పూర్తిచేసి, రాష్ట్రంలోనే మంచిర్యాల జిల్లా ఆదర్శంగా ఉండాలని కోరారు.జిల్లాలోని ఉద్యోగులకు ఎటువంటి సమస్యలు ఉన్నా టీఎన్జీవో మంచిర్యాల జిల్లా సమస్యల పరిష్కారంలో ముందుంటుందన్నారు.ఈ కార్యక్రమంలో టిఎన్జీవో మంచిర్యాల జిల్లా మాజీ సంయుక్త కార్యదర్శి వై. రమేష్,ఉపాధ్యక్షులు శ్రీధర్ రాజు,సంయుక్త కార్యదర్శి పద్మలత మంచిర్యాల యూనిట్ కార్యదర్శి అజయ్ ప్రశాంత్ ఉపాధ్యక్షులు ప్రకాష్, ఐటీఐశాఖ రెవెన్యూశాఖ వైద్యశాఖ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ నిర్వహణ తీరు తెన్నులను నిశితంగా పరిశీలన జరపాలి






**మైక్రో అబ్జర్వర్ల శిక్షణ తరగతుల్లో కీలక సూచనలు చేసిన జనరల్ అబ్జర్వర్**

**నారాయణపేటజిల్లా ప్రతినిధి,డిసెంబర్04 (సూర్యరేఖ)** గ్రామ పంచాయతీ ఎన్నికలలో కీలకమైన ఓటింగ్ ప్రక్రియకు సంబంధించిన ప్రతి అంశాన్ని నిశితంగా పరిశీలన జరపాలని జిల్లా సాధారణ ఎన్నికల పరిశీలకురాలు సీతాలక్ష్మిమైక్రో అబ్జర్వర్లకు సూచించారు.ఎన్నికల సంఘం నిబంధనలు తు.చ తప్పకుండా అమలయ్యేలా ప్రశాంత వాతావరణంలో సజావుగా ఎన్నికల ప్రక్రియ జరిగేలా సమర్ధవంతంగావిధులు నిర్వర్తించాలని తెలిపారు. గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను సూక్ష్మస్థాయిలో పరిశీలన జరిపేందుకు వీలుగా నియమించబడిన మైక్రో అబ్జర్వర్లకు గురువారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో శిక్షణ తరగతులు నిర్వహించారు.ఎన్నికల సాధారణ పరిశీలకురాలు సీతాలక్ష్మి శిక్షణ కార్యక్రమానికి విచ్చేసి మైక్రోఅబ్జర్వర్లకు కీలకసూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... సూక్ష్మపరిశీలకుల ర్యాండమైజేషన్ ప్రక్రియను అనుసరిస్తూ మైక్రో అబ్జర్వర్లకు ఆయా ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాలలో పరిశీలన బాధ్యతలు కేటాయించడం జరుగుతుందన్నారు. మైక్రో అబ్జర్వర్లు పోలింగ్ కు సంబంధించిన ప్రతి అంశంపై స్పష్టమైన అవగాహన ఏర్పర్చుకోవాలని అప్పుడే పోలింగ్ తీరుతెన్నులను నిశితంగా పరిశీలించగల్గుతారని అన్నారు. ముఖ్యంగా పోలింగ్ కు ముందు రోజు ఉదయం7.00 గంటల సమయానికే డిస్ట్రిబ్యూషన్ సెంటర్ కు చేరుకొని పోలింగ్ సిబ్బందికి అందించే సామాగ్రి సక్రమంగా అందినదా? లేదా?అనేది పరిశీలించాలని అనంతరం పోలింగ్ సిబ్బందితో కలిసి పోలింగ్ స్టేషన్లకు చేరుకోవాలని సూచించారు. పోలింగ్ ప్రక్రియ నిబంధనలకు అనుగుణంగా పూర్తి పారదర్శకంగా జరుగుతోందా లేదా అన్నది నిశిత పరిశీలన చేయాలని గమనించిన అంశాలను జనరల్ అబ్జర్వర్ దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు ఉన్నాయా లేవా అన్నది గమనించాలని సీక్రెట్ పోలింగ్ కంపార్ట్మెంట్ సరిగానే ఏర్పాటు చేశారా అన్నది పరిశీలించాలన్నారు.పోలింగ్ కేంద్రాల్లో ప్రిసై డింగ్, సహాయ ప్రిసైడింగ్, ఇతర అధికారులు నిర్వర్తిసున్న విధులను గమనించాలని టెండర్ ఛాలెంజ్ ఓటింగ్ లు జరిగితే వాటి వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. అయితే పోలింగ్ ప్రక్రియ తీరుతెన్నులను పరిశీలించడం వరకే మైక్రోఅబ్జర్వర్ల బాధ్యతఅని ఎక్కడ కూడా పోలింగ్ విధుల్లో జోక్యం చేసుకోకూడదని ఆమె హితవుపలికారు.పోలింగ్ ప్రారంభమైనప్పటి నుండి పూర్తయ్యేంత వరకు అన్ని అంశాలను గమనిస్తూ,ఎప్పటికప్పుడు వాటిని జనరల్ అబ్జర్వర్ దృష్టికి తీసుకెళ్లాలని,ఓటింగ్ గోప్య తనుకాపాడే విధంగా మైకోఅబ్జర్వర్లు బాధ్యతాయుతంగా పని చేయాలని సూచించారు. సమస్యాత్మక కేంద్రాలలో మరింత ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని పోలింగ్ కేంద్రం బయట పరిసర ప్రాంతాల్లోనూ జరిగే అంశాలను గమనిస్తూ జాగరూకతతో వ్యవహరించాలని అన్నారు.కరదీపిక లోని అంశాలను పూర్తి స్థాయిలో ఆకళింపు చేసుకుని తదనుగుణంగా విధులు నిర్వహించాలని మైక్రో అబ్జర్వర్లకు సూచించారు.శిక్షణ తరగతుల్లో జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్ రెడ్డి,లీడ్ బ్యాంక్ జిల్లా మేనేజర్ విజయ్ కుమార్,మాస్టర్ ట్రైనర్లు, మైక్రో అబ్జర్వర్లు ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.

## త్వరితగతిన సీఎంపిఎఫ్ సేవలు

**సీఎంపిఎఫ్ రీజినల్ కమిషనర్ కే.గోవర్ధన్**




**మందమర్రి,డిసెంబర్04(సూర్యరేఖ)** సీఎంపిఎఫ్ సేవలను జాప్యం లేకుండా ఉద్యోగులకు త్వరితగతిన అందించేందుకు కృషి చేస్తున్నామని సీఎంపిఎఫ్ రీజినల్ కమిషనర్ కే.గోవర్ధన్ అన్నారు. గురువారం ఏరియాలోని జనరల్ మేనేజర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ అధ్యక్షతన సిఎంపిఎఫ్ కోఆర్డినేషన్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గోవర్ధన్ మాట్లాడుతూ...సీఎంపిఎఫ్, పెన్షన్ లకు సంబంధించిన లావాదేవిలు అన్నీ సి-కేర్స్ పోర్టల్ ద్వారా మాత్రమే జరుగుతున్నట్టు తెలిపారు. అలాగే కొత్తగా సీఎంపిఎఫ్ పెన్షన్ కి సంబంధించిన క్లెయిమ్స్ త్వరగతిన పూర్తి చేయడానికి ప్రయాస్ అనే పద్దతిని తీసుకువచ్చామని తెలిపారు.బొగ్గు మంత్రిత్వశాఖ ఆదేశాల మేరకు జీరో పెండింగ్ గా సీ.ఎం పి.ఎఫ్ పెన్షన్ సంబంధించిన క్లైములను సెటిల్ చేస్తున్నామని అన్నారు.మధ్యవర్తులు ప్రమేయం లేకుండా సీ.ఎం.పి.ఎఫ్ సేవలను పారదర్శకంగా పొందవచ్చని తెలిపారు.కార్మికులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ మాట్లాడుతూ...ఈ ప్రయాస్ ద్వారా సీ.ఎం.పి.ఎఫ్, పెన్షన్ కి సంబందించిన సమస్యలు లేకుండా చూసేందుకు ప్రయత్నిస్తు చర్యలు తీసుకుంటున్న అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సమావేశంలో ఎస్ఓటు జిఎం జి.ఎల్ ప్రసాద్, సిఎంపిఎఫ్ రీజినల్ కమిషనర్ కే.గోవర్ధన్,సీనియర్ పర్సనల్ అధికారి శంకర్,సీఎంపిఎఫ్ రీజినల్ కార్యాలయ సిబ్బంది,అన్ని గనుల సంక్షేమ అధికారులు,క్లరికల్ సిబ్బంది పాల్గొన్నారు.


## కాల్ టెక్స్ ఏరియా రైల్వే అండర్ బ్రిడ్జ్ సమస్య పరిష్కారానికి నేతల వినతి..


**ఓబిసి వైస్ ప్రెసిడెంట్ బండి ప్రభాకర్ యాదవ్**




**బెల్లంపల్లి,డిసెంబర్04(సూర్యరేఖ)** బెల్లంపల్లి కాల్ టెక్స్ ప్రాంత రైల్వే అండర్ బ్రిడ్జ్ ద్వారా బైకులు,ఆటోలు తిరిగి రాకపోకలు సాగేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ టీపీసీసీ ఓబీసీ స్టేట్ వైస్ చైర్మన్,13వ వార్డు మాజీ కౌన్సిలర్ బండి ప్రభాకర్ యాదవ్ నేతృత్వంలో ప్రతినిధి బృందం రైల్వే అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ గోపిని కలిసింది. ఈ కార్యక్రమంలో 12వ వార్డు మాజీ కౌన్సిలర్ నెల్లి శ్రీలత రమేష్,10వ వార్డు మాజీ కౌన్సిలర్ చంద్రశేఖర్,కాంగ్రెస్ నాయకుడు ఎంఎ సలీం పాల్గొన్నారు. అండర్ బ్రిడ్జ్ మూసివేత వల్ల పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అధికారులు వివరించారు.వినతి పత్రాన్ని స్వీకరించిన రైల్వే అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ సమస్యపై సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. అవసరమైతే హైదరాబాదులోని రైల్వే జీఎంను కూడా ఎమ్మెల్యే వినోద్ వెంకట స్వామి ఆధ్వర్యంలో కలిసి సమస్య పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటామని ప్రతినిధులు తెలిపారు.బెల్లంపల్లి పట్టణ ప్రజల సంక్షేమం కోసం ఈ సమస్యను ఏస్థాయి వరకు అయినా తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృతనిశ్చయంతో పనిచేస్తామని నాయకులు స్పష్టం చేశారు.

## పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో రౌడీషీటర్లకు కౌన్సిలింగ్







**బెల్లంపల్లి,డిసెంబర్04 (సూర్యరేఖ)** గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా సాగాలని పోలీస్ కమిషనరేట్ లక్ష్యంగా పెట్టుకుంది. ఆదేశాల మేరకు బెల్లంపల్లి రూరల్ సీఐ కార్యాలయంలో బెల్లంపల్లి సబ్‌డివిజన్ పరిధిలోని రౌడీషీటర్లకు ఏసీపీ రవికుమార్ కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ ఎన్నికల సమయంలో బెదిరింపులు,గుంపులుగా తిరగడం అభ్యర్థులపై ఒత్తిడి చేయడం మద్యం డబ్బులు బహుమతులు పంపిణీలో పాల్గొనడం,పోలింగ్ బూతుల వద్ద కలహాలు సృష్టించడం వంటి అక్రమ చర్యలు జరిగితే కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. శాంతిభద్రతలకు భంగం కలిగించే ప్రయత్నాలు, స్థానిక విభేదాలు గుంపుల రాజకీయాలు, అభ్యర్థులపై దౌర్జన్యం చేయడం చట్టపరంగా నేరమని సూచించారు.చట్ట ఉల్లంఘనకు పాల్పడితే పీడీ యాక్ట్ సహాకఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.కార్యక్రమంలో బెల్లంపల్లి రూరల్ సీఐ సి.హెచ్. హనోక్,బెల్లంపల్లి టౌన్ సీఐ శ్రీనివాస్ రావు, తాండూరు సీఐ దేవయ్యతో పాటు సబ్‌డివిజన్ ఎస్ఐలు పాల్గొన్నారు.

# అభివృద్ధి,సంక్షేమ దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం దూసుకెళ్తోంది

నిరుద్యోగ యువతకు త్వరలో మరిన్ని నోటిఫికేషన్లు..
గత బీఆర్ఎస్ ఖాళీ హామీలతో ప్రజలను మోసం చేసింది..
ఘనంగా ప్రజా పాలన విజయోత్సవాలు..
ఆదిలాబాద్ ప్రజాసభలో సీఎం రేవంత్ రెడ్డి
రాష్ట్ర మంత్రులతో కలిసి పాల్గొన్న మంత్రి వివేక్ వెంకటస్వామి









**మంచిర్యాల,డిసెంబర్ 04(సూర్యరేఖ)** అభివృద్ధి,సంక్షేమదిశగా కాంగ్రెస్ ప్రభుత్వం దూసుకెళ్తోందని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.ప్రజాపాలన విజయోత్సవాలలో భాగంగా జరిగిన అదిలాబాద్ భారీ ప్రజాసభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేబినెట్ మంత్రులతో కలిసి పాల్గొన్న కార్మిక గనులశాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి,రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. గత పది సంవత్సరాల పాటు అహంకారం,అవినీతి, మాఫియా రాజ్యంతో నడిచిన ప్రభుత్వాన్ని ప్రజలు ఓటుతో తుడిచిపెట్టేశారని,ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే ప్రభుత్వాన్ని తిరిగి అధికారంలోకి తీసుకురావడానికి కాంగ్రెస్ పార్టీకి అవకాశం కల్పించారని అన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లపాటు ఖాళీ హామీలతో ప్రజలను మోసం చేసిందని,ప్రతి ఇంటికి ఉద్యోగం,నిరుద్యోగ భృతి, డబుల్ బెడ్‌రూమ్ వంటి హామీలు ఎక్కడా అమలు కాలేదని విమర్శించారు.డబుల్ బెడ్‌రూమ్ పథకంలో భారీ అవినీతి జరిగిందని స్పష్టం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తూ ప్రజల జీవితాల్లో నిజమైన మార్పును తీసుకువస్తున్నారని అన్నారు.200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్ ప్రయాణం,రూ 500కిగ్యాస్ సిలిండర్లు,అర్హులకు ఇంద్రమ్మ ఇండ్లు,వేగంగా అమలు అవుతున్న సంక్షేమ కార్యక్రమాలను తెలిపారు.ఇందిరమ్మ హౌసింగ్ పథకం రాష్ట్రంలో అత్యంత పెద్ద ప్రజాసంక్షేమ కార్యక్రమంగా మారిందని,అన్ని జిల్లాల్లో ఇది విస్తృతంగా అమలు అవుతోందని చెప్పారు.గత పది సంవత్సరాల్లో ప్రజలకు అందని అనేక ప్రయోజనాలు ఇప్పుడు కాంగ్రెస్ పాలనలో అందుతున్నాయని అన్నారు.ప్రతి జిల్లాలో ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల ఏర్పాటు జరుగుతుందని అవసరమైన ఉపాధ్యాయులను నియమిస్తున్నామని వివరించారు.కాంగ్రెస్ ప్రభుత్వం తర్వాత ఇప్పటికే వేలాది యువతకు ఉద్యోగాలు కల్పించామని త్వరలో మరిన్ని నోటిఫికేషన్లు విడుదలవుతున్నాయని తెలిపారు.తెలంగాణను 2047నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని చెప్పారు.ఈ దిశగా ముఖ్యమంత్రి దావోస్‌లో ప్రపంచ పెట్టుబడిదారులను తెలంగాణలోకి ఆహ్వానించారని వివరించారు. యువతను ఆధునిక పరిశ్రమలకు సిద్ధం చేయడానికి ఎటిసిఎస్ (అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటర్లు)ఏర్పాటు చేశామని,వీటి ద్వారా రెండులక్షల మందికి శిక్షణ ఇవ్వబడుతుందని తెలిపారు.రాష్ట్రంలో కొనసాగుతున్న అభివృద్ధి సంక్షేమ చర్యలపై ప్రజల్లో విశ్వాసం పెరిగి, ఇటీవల జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి భారీ మద్దతు లభించిందని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ అభ్యర్థులు ఘన విజయం సాధిస్తారని నమ్మకం వ్యక్తం చేశారు.ఇంతటి అభివృద్ధి,ప్రజా సంక్షేమం కొనసాగేందుకు అదిలాబాద్ ప్రజలు కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి పిలుపునిచ్చారు.

# పోలింగ్ ప్రక్రియలో ఎన్నికల నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలి





రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణికుముదిని

**మంచిర్యాల,డిసెంబర్24(సూర్యరేఖ)** రాష్ట్రంలోని సర్పంచ్,వార్డు సభ్యుల స్థానాలకు 3విడతలుగా జరగనున్న పోలింగ్ ప్రక్రియలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణికుముదిని అన్నారు.గురువారం హైదరాబాద్ నుండి ఇతర ఎన్నికల కమిషన్ సభ్యులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు,కలెక్టర్లు,జిల్లా పంచాయతీ అధికారులతో పోలింగ్ ప్రక్రియ నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ...2వ సాధారణ పంచాయతీ ఎన్నికలు-2025 నేపథ్యంలో పోలింగ్ ప్రక్రియ నిర్వహణ పకడ్బందీ గా చేపట్టాలని తెలిపారు.ఎన్నికల ప్రవర్తన నియమావళిని సమర్థవంతంగా అమలు చేయాలని,సర్పంచ్,వార్డు సభ్యుల స్థానాల చివరి విడత నామినేషన్ల ప్రక్రియలో జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు.3వ విడతలో నిర్వహించే ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. నిబంధన 15 ప్రకారం ఎన్నికల ప్రకటన,ఫారాలు జారీ చేయాలని ఉప సర్పంచ్ ఎన్నిక పరోక్షంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ, ఫారం14,20 వినియోగంపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.నామినేషన్ల ప్రక్రియలో నెలకొన్న సమస్యలు,అందిన ఫిర్యాదుల పరిష్కారంపై సత్వరమే చర్యలు తీసుకోవాలని సూచించారు. నివేదికలు,టి -పోల్ ఎంట్రీలు రికార్డులు మిస్ మ్యాచ్ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ జిల్లాలో 306 గ్రామపంచాయతీలు, 2 వేల 680వార్డు సభ్యుల స్థానాలకు 3విడతలలో ఎన్నికలు నిర్వహించేందుకు పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయడం జరిగిందని అధికారులకు, సిబ్బందికి తగు శిక్షణ అందించడం జరిగిందని తెలిపారు.జిల్లాలో 6మంది సర్పంచ్ లు,268 మంది వార్డు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని టి - పోల్ ఎంట్రీ,లు పూర్తిగా మ్యాచ్ అయ్యాయని తెలిపారు.72 వెబ్ కాస్టింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసి, 26 సూక్ష్మ పరిశీలకులను నియమించడం జరిగిందని, పోస్టల్ బ్యాలెట్ సంబంధిత హ్యాండ్లింగ్ పంచాయతీ కార్యదర్శి పరిధిలో ఉంటుందని తెలిపారు.బ్యాలెట్ పాకింగ్ ప్యాకింగ్,నిర్వహణ బాధ్యతలు మండల పరిషత్ అభివృద్ధి అధికారికి కేటాయించడం జరిగిందని తెలిపారు. అధికారుల ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందని,స్టేజ్ 2ఆర్.ఓ.ల కోసం ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. సర్పంచ్ స్థానాల ఎన్నిక మొదటి విడతలో 6స్థానాలు ఏకగ్రీవం కాగా 3స్థానాలలో నామినేషన్లు రాలేదని 81 స్థానాలలో పోలింగ్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎన్నికల అధికారి,పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు,జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి గణపతి,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల సామాగ్రి పంపిణీని పర్యవేక్షించిన కలెక్టర్.

**నారాయణపేటజిల్లా ప్రతినిధి,డిసెంబర్04 (సూర్యరేఖ)**గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ కు సంబంధించిన సామాగ్రి పంపిణీ కార్యక్రమాన్ని గురువారం జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ పర్యవేక్షించారు.జిల్లా కేంద్రానికి సమీపంలోని శ్రీదత్త బృందావన్ బీఈడీ కళాశాలలో ఏర్పాటు చేసిన ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని కలెక్టర్ గురువారం సందర్శించారు. జిల్లాలో తొలి విడత గ్రామపంచాయతీ ఎన్నికలు జరిగే కోస్గి,కొత్తపల్లి, గుండుమల్,మద్దూర్ మండలాల లోని అన్ని గ్రామ పంచాయతీ సర్పంచ్,వార్డు సభ్యుల ఎన్నిక కోసం అవసరమైన బ్యాలెట్ పేపర్లు, బాక్సులు,ఇతర సామాగ్రి అన్ని సరిగ్గాఉన్నాయా లేదా అని కలెక్టర్ సంబంధిత అధికారిని అడిగి తెలుసుకున్నారు.సర్పంచ్‌ల ఎన్నిక కోసం,వార్డు సభ్యుల ఎన్నిక కోసం ముద్రించిన బ్యాలెట్ పేపర్లను కలెక్టర్ పరిశీలించారు.అదే విధంగా రెండు,మూడో విడత ఎన్నికల కోసం సిద్ధం చేస్తున్న బ్యాలెట్ బాక్స్ లను ఆమె పరిశీలించి ఇంకా ఏమైనా అవసరమైతే తెప్పించుకోవాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో



స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్,ఎస్డిసి రాజేందర్ గౌడ్,డిపిఓ సుధాకర్ రెడ్డి,బీసీ సంక్షేమశాఖ అధికారి అబ్దుల్ ఖలీల్, మద్దూరు,గుండుమల్ ఎంపీడీవోలు పాల్గొన్నారు.

## సర్పంచ్ గా ఒక్కసారి ఆశీర్వదించండి.. అభివృద్ధి చేస్తా..!

ఎమ్మెల్యే ఆశీస్సులతో సర్పంచ్ అభ్యర్థిగా బండి వీరబాబు



**ఖమ్మం, డిసెంబర్ 04 (సూర్య రేఖ) :** మండల పరిధిలో మర్లపాడు, గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆశీస్సులతో గురువారం బండి వీరబాబు నామినేషన్ దాఖలు చేశారు. మర్లపాడు గ్రామం నుండి అభిమానులతో కలిసి భారీ ర్యాలీలో పాల్గొని నామినేషన్ కేంద్రానికి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్థానిక ఎమ్మెల్యే రాగమయి దయానంద్ ఆశీస్సులతో ఎన్నికల్లో పోటీ చేయడం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు చేస్తున్న అభివృద్ధితో పాటు గతంలో గ్రామానికి చేసిన అభివృద్ధి పనులే గెలిపిస్తాయని దీమావ్యక్తం చేశారు. సర్పంచ్ అభ్యర్థితో పాటు వార్డు సభ్యులు కూడా నామినేషన్ దాఖలు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు.

## వాడి వేడిగా నామినేషన్లు

అన్ని సర్పంచ్ స్థానాలకు మేము సిద్ధం అంటున్నా, బిఆర్ఎస్ సభ్యులు
రాత్రి 9 గంటలు అయినా పడిగాపులు కాస్తున్నావార్డు సభ్యులు



**ఖమ్మం,డిసెంబర్04(సూర్య రేఖ)** కల్లూరు మండలంలోని 23 గ్రామ పంచాయతీలు,240 వార్డు మెంబర్ల స్థానాలకు రెండవ రోజు ముమ్మరంగా నామినేషన్లు దాఖలు అయ్యాయి.సర్పంచ్ పదవుల గాను 21 గ్రామినేషన్లు దాఖలు కాగా వార్డు మెంబర్లకు 83 నామినేషన్లు సమర్పించారు.గురువారం సాయంత్రం 7 గంటల వరకు నామినేషన్లు సమర్పించేందుకు పలువురు వార్డు సభ్యులు పడిగాపులు కాస్తూ ఎన్నికల నామినేషన్ కార్యాలయాల ఎదుట ఉన్నారు.నామినేషన్ల సందర్భంగా గ్రామాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కల్లూరు ఎస్సై హరిత ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.ఎన్నికల సహాయ అధికారులు ఎంపీడీవో చంద్రశేఖర్,తహశీల్దారు పులి సాంబశివుడు మండల ఎన్నికల మండల ఎన్నికల పరిశీలకురాలు జిల్లా సంక్షేమ అధికారి వేల్పుల విజేత,పలు గ్రామ పంచాయతీలను సందర్శించారు.గ్రామాల్లో సర్పంచులు వార్డు సభ్యులకు ఉత్సాహంగా నామినేషన్లు వేయటం కనిపించింది.

## కన్నేపల్లి పోలీస్ పరిధిలోని నాయికంపేట పోలింగ్ కేంద్రంలో భద్రతా ఏర్పాట్లు..

కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక






**బెల్లంపల్లి,డిసెంబర్04 (సూర్యరేఖ)** రాబోయే గ్రామపంచాయతీ ఎన్నికలను శాంతియుతంగా నిర్వహించేందుకు భాగంగా రామగుండం పోలీసు కమిషనర్, మంచిర్యాల డివిజనల్ పోలీసు అధికారి ఆదేశాలపై బెల్లంపల్లి ఏసిపిరవికుమార్, తాండూర్ సీఐ దేవయ్య కలిసి కన్నేపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని నాయికంపేట క్రిటికల్ పోలింగ్ కేంద్రాన్ని సందర్శించారు. గ్రామస్థులతో మాట్లాడి స్థానిక పరిస్థితులను తెలుసుకున్నారు.ఏసిపి మాట్లాడుతూ... ప్రతి ఓటరికి తనకు నచ్చిన అభ్యర్థికి నిర్భయంగా ఓటు వేయే హక్కు ఉందని,ఎవరైనా ఓటర్లను లేదా అభ్యర్థులను బెదిరించే చర్యలకు పాల్పడితే చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.యువత ఎన్నికల గొడవల్లో పాల్గొంటే వారిపై కేసులు నమోదవుతాయని,భవిష్యత్ ఉద్యోగావకాశాల కు తీవ్ర సమస్యలు ఎదురవుతాయని సూచించారు. ఎటువంటి గొడవల్లో తలదూర్చకుండా శాంతిని పాటించాలని సూచించారు.ఓటర్లు భయపడకుండా ఓటు వేసేందుకు పోలీసులు తగినంత భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఎవరైనా భయపెట్టినా,ఒత్తిడి చేసినా వెంటనే పోలీస్ స్టేషనులో ఫిర్యాదు చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి, ఏసిపి రవికుమార్ తాండూర్ సీఐ దేవయ్య,కన్నేపల్లి ఎస్సై భాస్కరరావు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్నికల సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సౌకర్యం


**జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్**
**పంచాయతీ ఎన్నికలపై ఎన్నికల కమీషనర్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ జనరల్ అబ్జర్వర్**





**నారాయణపేటజిల్లా ప్రతినిధి,డిసెంబర్04 (సూర్యరేఖ)**పంచాయతీ ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించుకునేందుకు పోస్టల్ బ్యాలెట్ కు దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్క ఎన్నికల సిబ్బందికి తప్పని సరిగా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సౌకర్యం కల్పించాలని జిల్లా కలెక్టర్ సిక్తపట్నాయక్ అన్నారు. పంచాయతీ ఎన్నికలపై రాష్ట్ర ఎన్నికల కమీషనర్ ఐ.రాణికుముదిని నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ జనరల్ అబ్జర్వరు సీతాలక్ష్మీతో కలిసి పాల్గొన్నారు.పంచాయతీ ఎన్నికల ఫలితాల ప్రకటన నియమాలు, ఏక గ్రీవ స్థానాలలో ఉపసర్పంచ్ ఎన్నిక,పోస్టల్ బ్యాలెట్ ఏర్పాటు,నామినేషన్ల పై వచ్చే ఫిర్యాదులు, తదితర అంశాల పట్ల ఎన్నికల కమిషనర్ రివ్యూనిర్వహించి వార్డు సభ్యులంతా ఏకగ్రీవంగా ఎన్నికైన చోట ఉప సర్పంచ్ ఎన్నికలకు చర్యలు తీసుకోవాలని,ఏక గ్రీవంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ స్థానాలకు సంబంధించి ఫలితాలు నిబంధనల ప్రకారం ప్రకటించాలని అన్నారు. అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...పంచాయతీ ఎన్నికల పోస్టల్ బ్యాలెట్ వచ్చిన ప్రతి దరఖాస్తు పరిశీలించి తప్పని సరిగా అర్హుల కు పోస్టల్ బ్యాలెట్ అందించాలని, ప్రతి గ్రామం,మండలాల వారీగా వివరాలు సేకరించి సంబంధిత రిటర్నింగ్ అధికారులు పోస్టల్ బ్యాలెట్ జారీ చేసేలా చూడాలని అన్నారు.మొదటి విడత పోలింగ్ జరిగే గ్రామాల్లో ఓటు హక్కు ఉండి ఎన్నికలు విధులు నిర్వహించే సిబ్బంది డిసెంబర్ 8,రెండవ విడత వారికి 12,మూడవ విడత వారికి 15వ తేదీలలో ఫెసిలిటేషన్ కేంద్రాలలో పోస్టల్ బ్యాలెట్ ఓటు వేసేలా ఆదేశాలు జారీచేయాలని కలెక్టర్ సూచించారు.క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వద్ద వెబ్ కాస్టింగ్,సెన్సిటివ్ పో లింగ్ కేంద్రాల వద్ద మైక్రోఅబ్జర్వర్ నియామకం చేయాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో డీపీఓ సుధాకర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్, ఈ.డి.ఎ స్.సి.కార్పొరేషన్ అబ్దుల్ ఖలీల్,డి. పి.ఆర్.ఓ.రషీద్,జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి ఈశ్వర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# పీఎం ధన్ ధాన్య కృషి యోజన పథకం సమగ్ర ప్రణాళిక సిద్ధం చేయాలి





**కేంద్ర వ్యవసాయ రైతు సంక్షేమ మంత్రిత్వశాఖ సంయుక్తకార్యదర్శి డిల్లీ నుంచి ఎంపిక చేసిన జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్..**

**నారాయణపేటజిల్లా ప్రతినిధి,డిసెంబర్04 (సూర్యరేఖ)** పీఎం ధన్ ధాన్య కృషి యోజన పథకం కింద ఎంపిక చేయబడినజిల్లాల నుంచి వ్యవసాయ ఉత్పాదకతను పెంపొందించడం,పంట వైవిధ్యీకరణ పంటల తీవ్రత పెరుగుదల స్థిరమైన వ్యవసాయ పద్ధతులు,పంటకోత తర్వాత నిల్వ విలువ జోడింపును పెంచడం,నీటిపారుదల సౌకర్యాలను మెరుగుపరచడం,దీర్ఘ కాలిక మరియు స్వల్పకాలిక క్రెడిట్‌ను సులభతరం చేసే అంశాలకు సంబంధించి ఆయా జిల్లాల సమగ్ర అభివృద్ధి ప్రణాళికను వీలైనంత త్వరగా సమర్పించాలని కేంద్ర వ్యవసాయ లో రైతు సంక్షేమ మంత్రిత్వశాఖ కార్యదర్శి దేవేస్ చతుర్వేది ఆదేశించారు.దేశంలో పీఎం ధన్ ధాన్య కృషియోజనపథకం కింద100 జిల్లాలు ఎంపిక కాగా ఆయా జిల్లాల కలెక్టర్లతో గురువారం డిల్లీ నుంచి ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా వీసీలో ఆయన మాట్లాడుతూ... పీఎం ధన్ ధాన్య కృషి యోజన పథకం లక్ష్యాలకు అనుగుణంగా ఆయా జిల్లాలలో నిర్దేశించిన సూచికల ప్రకారం అభివృద్ధి ప్రణాళికలు తయారు చేసి ఈ నెల 6వ తేదీ వరకు పంపించాలని సూచించారు.ఈ వీసీలో నారాయణపేట జిల్లా కలెక్టరేట్ వీసీ హాల్ నుంచిపాల్గొన్న జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ మాట్లాడుతూ...జిల్లాలో పంటల మార్పిడి కింద ఉద్యానశాఖ ద్వారా ఆయిల్ ఫాంతోటల పెంపకానికి ప్రతి పాదనలతో కూడిన ప్రణాళికను సిద్ధం చేశామని, అలాగే వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో జిల్లాలో మొక్క జొన్న పంటల సాగుకు అవసరమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని,వీటితో పాటు మత్స్యశాఖ ఆధ్వర్యంలో రూ.50 లక్షలతో ఎక్వాపార్క్ ఏర్పాటుకు ప్రణాళికను తయారు చేసినట్లు వివరించారు.అలాగే పాడి పరిశ్రమ అభివృద్ధికి తగిన ప్రణాళికను సిద్దం చేసి పథకంలో పేర్కొన్న మార్గదర్శకాలను పాటిస్తూ ఆయా సూచికల ప్రకారం సమగ్ర అభివృద్ధి ప్రణాళికను సిద్ధం చేసి పంపిస్తామని కలెక్టర్ తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్, నోడల్ అధికారి సాయిబాబా,జిల్లా వ్యవసాయశాఖ అధికారి జాన్ సుధాకర్,ఎల్డీఎం.విజయ్ కుమార్, జిల్లా పశు సంవర్ధకశాఖ అధికారి ఈశ్వర్ రెడ్డి నాబార్డు ఏజీఎం షణ్ముఖచారి,నీటి పారుదలశాఖ ఈఈ బ్రహ్మానందరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# గ్రామానికి సేవచేసే భాగ్యాన్ని కల్పించండి





**ప్రజలకు అందుబాటులో ఉంటా,అభివృద్ధిచేస్తా..**
**మద్వార్ గ్రామసర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసిన "డాక్టర్" శ్రీనివాస్ రెడ్డి**

**నారాయణపేటజిల్లా ప్రతినిధి,డిసెంబర్04 (సూర్యరేఖ)** నారాయణపేట జిల్లా,మక్తల్ మండలం,మాధ్వార్ గ్రామానికి చెందినవెం కట్ రెడ్డి తనయుడుగా "సీనియర్ మోస్ట్ లీడర్ సంతోష్ రెడ్డి అల్లుడిగా "డాక్టర్" శ్రీనివాస్ రెడ్డి ఓ సాధారణ మధ్యతరగతి వారిగా రైతు కుటుంబంలో పుట్టిన నేను ఉన్నత చదువుకొని"డాక్టర్"వృత్తి నిర్వహిస్తూ ప్రజల్లో యువతతో దశాబ్ద కాలంలోనే బలమైన ప్రజాధరణ ఏర్పరచుకుని నిరంతరం గ్రామ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తూ,డాక్టర్ వృత్తిలో ఇప్పటివరకు ఎంతో మంది నిరు పేదలకు ఉచిత వైద్యం అందిస్తూ, గ్రామాల్లో ప్రజలకు ఏఆపద వచ్చిన నేనున్నా అంటూ ముందుకు వస్తున్న వ్యక్తి డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ...పలు శుభకార్యాలు, అందుబాటులో ఉంటూ ప్రజల మన్ననలు పొందడం లోని స్వార్థ సేవకు నిలువెత్తు రూపమైన మాకుటుంబాన్ని గెలిపించాలి,నన్ను సర్పంచ్ గా గెలిపిస్తే,నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ,ప్రజా సేవకే పునరంకిత మవు తానని ప్రజల ఆశీస్సులతో గ్రామ పెద్దల సహకారంతో అభివృద్ధిసంక్షేమ కార్యక్రమాలను నిరంతరంగా కొనసాగిస్తానని ప్రజలకు ఏ సమస్య వచ్చిన అందుబాటులో ఉంటూ పరిష్కరిస్తానని,అందుకు గ్రామ సర్పంచ్ గా గెలిపించండి,గ్రామ అభివృద్ధికి తోడ్పడండి,ఇదే నా లక్ష్యంగా పని చేస్తా అని, గ్రామానికి సేవ చేసే అవకాశాన్ని ఇవ్వండి, అభివృద్ధి అంటే ఏంటి అనేలా చూపిస్తా, సర్పంచ్అంటే హెూదా కాదు,గ్రామానికి సేవ చేసే ఒక బాధ్యత,మీ సేవకుల పనిచేస్తా అవకాశం ఇవ్వండని అన్నారు.

## ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా..

**మామిండ్లశంకర్**



**కామారెడ్డి,డిసెంబర్04 (సూర్యరేఖ)** తనను ఆశీర్వ దించి రెడ్డిపేట సర్పంచిగా గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని సర్పంచ్ అభ్యర్థి మామిండ్ల శంకర్ తెలిపారు.రెడ్డిపేట గ్రామం లో పిల్లల భవిష్యత్తు కోసం జూనియర్ కళాశాల ఏర్పా టుకు కృషి చేస్తానని అన్నా రు.నిరంతరం ప్రజల కోసం పాటుపడతానని ఒకసారి ఛాన్స్ తనకు ఇవ్వాలని శంకర్ అన్నారు.నీతి నిజాయితీగా పార్టీలకు అతీతంగా గ్రామ అభివృద్ధికి తోడ్పడుతానని ఆయన అన్నారు.తన గుర్తు వజ్రం గుర్తుని వజ్రం గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని రెడ్డి పేట గ్రామ ప్రజలను కోరారు.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి.

**పాకజ్ఞానేశ్వరి రవిప్రసాద్ గంగపుత్ర**



**కామారెడ్డి,డిసెంబర్ 04 (సూర్యరేఖ)** కామారెడ్డి జిల్లాలో జరుగుతున్న స్థాని క సంస్థల ఎన్నికల్లో కాంగ్రె స్ పార్టీ అభ్యర్థులను గెలి పించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు పాక జ్ఞానేశ్వరి రవిప్రసాద్ గంగపుత్ర అన్నారు. అధికా ర పార్టీ అభ్యర్థులకే ఓటు వేసి గ్రామ పంచాయతీల ను అభివృద్ధి చేసుకోవాలని ఆమె అన్నారు.కామారెడ్డి జిల్లాలో మెజార్టీ స్థానాలు గెలుస్తామని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్నికల్లో ప్రతిపక్షాలకు అభ్యర్థులే కరువయ్యారని ఆమె అన్నారు. కామారెడ్డి నియోజకవర్గంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ నాయకత్వంలో కామారెడ్డి నియోజకవర్గ అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని ఆమె అన్నారు.అలాగే బాన్సువాడ ఎల్లారెడ్డి జుక్కల్ ఎమ్మెల్యేలు తోట లక్ష్మి కాంతారావు, మదన్మోహన్ రావు,పోచారం శ్రీనివాస్ రెడ్డి నాయకత్వంలో ఆనియోజకవర్గాలు అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్నాయని ఆమె అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కామారెడ్డి జిల్లా అభివృద్ధిలో ముందుకు సాగుతుందని బాగా జ్ఞానేశ్వరి రవి ప్రసాద్ గంగాపుత్ర తెలిపారు.

## అక్కన్నపేట అభివృద్ధి తాటిపల్లి రాంకి పగ్గాలు..
## సేవా స్ఫూర్తితో ముందుకు

**గ్రామ సేవా పరంపరతో ముందుకు వచ్చిన తాటిపల్లి రామ్ కి సర్పంచ్ అభ్యర్థిత్వానికి గ్రామ నాయకుల బలం..**
**తండ్రి శ్రీశైలం చేసిన సేవా కార్యక్రమాలను కొనసాగిస్తూ గ్రామ ప్రజల్లో విశ్వాసం పెంచుకున్న రామ్ కి..**
**రోడ్లు,డ్రైనేజీ,తాగునీరు,వీధి లైటింగ్ వంటి ప్రాథమిక వసతుల అభివృద్ధి ప్రధాన ఎజెండా..**
**యువత కోసం ఉపాధి అవకాశాలు,మహిళలకు ఆత్మనిర్భర కార్యక్రమాలు అమలు చేయాలనే సంకల్పం..**
**పెద్దలు చిన్నలు అందరికీ అందుబాటులో ఉండే సంక్షేమ చర్యలకు కట్టుబడి ఉన్న రామ్ కి..**
**"అక్కన్నపేట అభివృద్ధే నా ధ్యేయం..ప్రజల నమ్మకాన్ని నిలబెడతానని తాటిపల్లి రామ్ కి నమ్మకం వ్యక్తం**
**భారీ మెజార్టీతో గెలిపించాలని గ్రామ ప్రజలను కోరిన తాటిపల్లిరామ్ కి**



**రామాయంపేట,డిసెంబర్04 (సూర్యరేఖ)**రామాయంపేట మండలం అక్కన్నపేట గ్రామంలో సర్పంచ్ ఎన్నికల వేళ రాజకీయ వేడి పెరుగుతోంది. ఈ నేపథ్యంలో గ్రామానికి సేవ చేయాలనే నిబద్ధతతో ముందుకు వచ్చిన తాటిపల్లి రాంకి అభ్యర్థిత్వానికి గ్రామ అధ్యక్షులు గాజుల రమేష్,కుమార్ సాగర్,లు బలం చేకూర్చారు.గ్రామ ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవడం తాను మొదటి కర్తవ్యంగా భావిస్తున్నానని తాటిపల్లి రాంకి స్పష్టం చేశారు.తన కుటుంబం గ్రామ సేవలో ఎప్పటినుంచో ముందుండేదని రాంకి గుర్తుచేశారు.గతంలో తన తండ్రి తాటిపల్లి శ్రీశైలం పేద కుటుంబాలకు చేయూతనిస్తూ అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారని, ఆ సేవా పరంపరను తాను కొనసాగిస్తున్నానని తెలిపారు. నిరుపేదలకు సహాయం,అవసరమైన వారికి అవసరమైన సమయంలో అండగా నిలబడటం వంటి సేవా కార్యక్రమాలతో గ్రామస్తుల హృదయాల్లో విశ్వాసాన్ని పొందగలిగారని చెప్పారు.గ్రామంలో రోజురోజుకూ పెరుగుతున్న అవసరాలను దృష్టిలో పెట్టుకుని సమగ్ర అభివృద్ధే తన అసలు లక్ష్యమని రాంకి ప్రకటించారు. రోడ్ల అభివృద్ధి,డ్రైనేజీ సౌకర్యాల అప్‌గ్రేడ్,శుద్ధి చేసిన తాగునీటి సరఫరా,వీధి లైట్ల ఏర్పాటు వంటి ప్రాథమిక వసతులను మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.యువతకి ఉపాధి అవకాశాలు,మహిళల కోసం ఆత్మనిర్భర కార్యక్రమాలు,పెద్దలు చిన్నల కోసం సమగ్ర సంక్షేమ చర్యలను అమలు చేయడానికి తాను కట్టుబడి ఉన్నానని పేర్కొన్నారు.గ్రామంలోని ప్రతి వర్గానికీ చేరువగా ఉంటూ అభివృద్ధి పథంలో అక్కన్నపేటను ముందుకు తీసుకెళ్లడమే తన లక్ష్యమని స్పష్టం చేశారు.అక్కన్నపేట అభివృద్ధే నాధ్యేయం..మీ నమ్మకానికి నేను పనిచేస్తాను అని చెప్పిన తాటిపల్లి రాంకి గ్రామ ప్రజలు మరోమారు తనకు అవకాశం ఇవ్వాలని,భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు..




## పూలరంగడు కాంబో రిపీట్.. 'దివ్య దృష్టి'తో వస్తోన్న సునీల్, ఇషాచావ్లా

సునీల్, ఇషా చావ్లా కాంబోలో పూల రంగడు, మిస్టర్ పెళ్లి కొడుకు సినిమాలు వచ్చాయని తెలిసిందే. వీటిలో పూలరంగడు మంచి హిట్‌గా నిలువగా.. మిస్టర్ పెళ్లి కొడుకు ఆశించిన స్థాయిలో సక్సెస్ తెచ్చుకోలేకపోయింది. కాగా ఈ ఇద్దరు లాంగ్ గ్యాప్ తర్వాత మళ్లీ ఓ ప్రాజెక్టులో కలిసి నటిస్తున్నారు. సునీల్, ఇషాచావ్లా నటిస్తోన్న సినిమా దివ్య దృష్టి సస్పెన్స్ ఎలిమెంట్స్‌తో సాగే హార్రర్ థ్రిల్లర్‌గా ఉండబోతుందని టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్ హింట్ ఇచ్చేస్తుంది. అయితే దివ్య దృష్టి థియాట్రికల్ రిలీజ్ కాకుండా డైరెక్టుగా ఓటీటీలో విడుదల కానుంది. పాపులర్ ఓటీటీ ప్లాట్‌ఫాం సన్ నెక్ట్స్‌లో డిసెంబర్ 19 నుంచి స్ట్రీమింగ్ కానుంది. సినిమాటోగ్రఫర్ కమ్ డైరెక్టర్ కబీర్ లాల్ ఈ చిత్రాన్ని డైరెక్ట్ చేస్తున్నాడు. కమల్ కామరాజు కీలక పాత్రలో నటిస్తున్నాడు. త్వరలోనే ప్రమోషన్స్ మొదలు పెట్టనున్నారు మేకర్స్.



## స్పిరిట్ షూట్‌కు బ్రేక్.. హామీ ప్రకారం జపాన్‌కు ప్రభాస్


గ్లోబల్ స్టార్ యాక్టర్ ప్రభాస్ ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాల్లో నటిస్తున్నాడని తెలిసిందే. ముందుగా ప్రకటించిన ప్రకారం జపాన్‌లో బాహుబలి : ది ఎపిక్ స్పెషల్ ప్రీమియర్‌కు హాజరు కావాల్సి ఉంది. ఈ నేపథ్యంలో ప్రభాస్ గురువారం జపాన్‌కు వెళ్లాడు. ఈవెంట్‌కు బాహుబలి ఫ్రాంచైజీ నిర్మాత శోభు యార్లగడ్డ కూడా హాజరు కానున్నారు. బాహుబలి : ది ఎపిక్ జపాన్‌లో 2025 డిసెంబర్ 12న గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ మేరకు మేకర్స్ డిసెంబర్ 5, 6వ తేదీల్లో స్పెషల్ ప్రీమియర్స్ ఏర్పాటు చేశారు. ప్రభాస్ కల్కి 2898 ఏడీ ప్రమోషన్స్ టైంలో జపాన్‌లో తాను కలవలేకపోయిన అభిమానులను కలుస్తానని హామీనిచ్చాడని తెలిసిందే. వారికిచ్చిన మాట ప్రకారం రేపు జపాన్‌లో అభిమానులతో చిట్‌చాట్ చేయనున్నాడు. ఇదిలా ఉంటే యానిమల్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా ఇప్పటికే షూటింగ్ మొదలు పెట్టిన విషయం తెలిసిందే. ప్రభాస్, తృప్తి డిమ్రిపై వచ్చే కొన్ని సన్నివేశాలను కూడా ఇటీవలే షూట్ చేశారు. షూటింగ్ నుంచి చిన్న బ్రేక్ తీసుకున్న ప్రభాస్ జపాన్ టూర్ అయిపోగానే మళ్లీ స్పిరిట్ షూట్‌తో బిజీగా కానున్నాడు. టాలీవుడ్ డైరెక్టర్ మారుతి-ప్రభాస్ కాంబోలో రాజాసాబ్ వస్తుందని తెలిసిందే. హార్రర్ కామెడీ జోనర్‌లో వస్తోన్న ఈ చిత్రాన్ని సంక్రాంతి కానుకగా 2026 జనవరి 9న విడుదల చేయనున్నారు. ఇప్పటికే ప్రమోషన్స్‌లో భాగంగా లాంచ్ చేసిన పోస్టర్లు, టీజర్లు, ట్రైలర్స్‌కు మంచి స్పందన వస్తోంది.




## రూ. 400 కోట్ల సినిమా ఫ్లాప్.. ఆర్థికంగా చాలా నష్టపోయాం రకుల్ ప్రీత్ సింగ్

బాలీవుడ్ అగ్ర నటులు అక్షయ్ కుమార్, టైగర్ ష్రాఫ్ నటించిన భారీ బడ్జెట్ చిత్రం 'బడే మియా చోటే మియా' బాక్సాఫీస్ వద్ద ఘోర పరాజయం పాలైన విషయం తెలిసిందే. రకుల్ భర్త జాకీ భగ్నానీకి చెందిన పూజా ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్ సుమారు రూ. 400 కోట్ల బడ్జెట్‌తో ఈ సినిమాను నిర్మించింది. అయితే భారీ అంచనాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం కేవలం రూ.60 కోట్ల వసూళ్లను సాధించి అట్టర్‌ఫ్లాప్ అందుకోవడమే కాకుండా తమ కుటుంబానికి భారీ నష్టం వాటిల్లిందని రకుల్ ప్రీత్ సింగ్ తెలిపింది. బాలీవుడ్ మీడియాకు ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో రకుల్ మాట్లాడుతూ.. పూజా ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లో వచ్చిన గత మూడు సినిమాలు ఆశించిన విజయం అందుకోలేదు. దీంతో ఈ విషయంలో మాకు చాలా ఆర్థిక నష్టం జరిగింది. అయితే ఇలాంటి ఇబ్బందులు ప్రతి నిర్మాతకూ వస్తాయి. అమితాబ్ బచ్చన్ గారికి కూడా ఒక సమయంలో జరిగింది. ఇది కేవలం ఒక దశ మాత్రమే. మేము తప్పకుండా మళ్ళీ పుంజుకుంటాం అని రకుల్ అన్నారు. అయితే ఈ ఆర్థిక నష్టాల వలన తమ నిర్మాణ సంస్థ 'పూజా ఎంటర్‌టైన్‌మెంట్స్' మూతపడిందనే వదంతులను ఆమె పూర్తిగా ఖండించారు. మీడియాలో పరిస్థితిని ఎక్కువగా చూపిస్తున్నారని, కంపెనీ సేవలు కొనసాగుతున్నాయని రకుల్ స్పష్టం చేశారు. అంతకుముందు జాకీ భగ్నానీ స్వయంగా ఈ సినిమా వైఫల్యం గురించి మాట్లాడుతూ, భారీ పెట్టుబడి కోసం తమ కుటుంబం ఆస్తులను కూడా తాకట్టు పెట్టాల్సి వచ్చిందని, పెట్టిన పెట్టుబడిలో కేవలం 50 శాతం కంటే తక్కువే తిరిగి వచ్చిందని వెల్లడించారు.

## టాలీవుడ్ సస్పెన్స్ థ్రిల్లర్.. టీజర్ వచ్చేసింది..!



ఆది పినిశెట్టి, మడోన్నా సెబాస్టియన్ జంటగా నటించిన థ్రిల్లర్ మూవీ డ్రైవ్. ఈ మూవీకి జెనూస్ మొహమ్మద్ దర్శకత్వం వహించారు. ఈ చిత్రాన్ని భవ్య క్రియేషన్స్ బ్యానర్‌పై వి ఆనంద ప్రసాద్ నిర్మించారు. తాజాగా ఈ మూవీ టీజర్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. ఇవాళ రిలీజైన టీజర్ చూస్తుంటే సస్పెన్స్ థ్రిల్లర్‌గా తెరకెక్కించినట్లు తెలుస్తోంది. టీజర్‌లో సీన్స్ చూస్తే ఫుల్ గ్రిప్పింగ్ అండ్ సర్వైవల్ థ్రిల్లర్‌ను తలపించేలా ఉన్నాయి. ఇప్పటికే షూటింగ్ పూర్తయిన ఈ సినిమా డిసెంబర్ 12న థియేటర్లలో సందడి చేయనుంది. ఈ సస్పెన్స్ థ్రిల్లర్‌లో రాజా చెంబోలు, కమల్ కామరాజు, అనీష్ యోహాన్ కురువిల్లా కీలక పాత్రల్లో నటించారు. ఈ మూవీకి ఓషో వెంకర్ సంగీతమందించారు.




## భయపెట్టించే మరో హారర్.. గ్లింప్స్‌తోనే వణికించిన 'ఈషా'

తెలుగులో ప్రాపర్ హారర్ మూవీ వచ్చి చాలా రోజులవుతుంది. కామెడీ హారర్ చిత్రాలు తరచు వస్తున్నాయి కానీ.. పూర్తిగా భయపెట్టే చిత్రాలేవి రావట్లేదు. ఇప్పుడు ఆ లోటును తీర్చేందుకు 'ఈషా' వచ్చేస్తుంది. త్రిగుణ్, హెబ్బాపటేల్ కీలక పాత్రల్లో రూపొందిన హారర్ థ్రిల్లర్‌కి శ్రీనివాస్ మన్నె దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే షూటింగ్‌తో సహా అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రం డిసెంబర్ 12న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ నేపథ్యంలో తాజాగా ఈ మూవీ గ్లింప్స్‌ని విడుదల చేశారు మేకర్స్. సరికొత్త థ్రిల్లింగ్ అంశాలతో ఈ సినిమాను తెరకెక్కించినట్లు గ్లింప్స్ చూస్తే అర్థమవుతుంది. ఒక నిమిషం రెండు సెకన్ల నిడివి గల ఈ గ్లింప్స్ చూస్తేనే వెన్నులో వణుకు పుడుతోంది. ఆత్మలు ఉన్నాయా లేదా అనే కాన్సెప్ట్‌తో ఈ సినిమా తెరకెక్కించినట్లు తెలుస్తోంది.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,